REG·No·M2185 REG·No·N·45

The First Telugu Bi-weekly in Andra Desa, The only Telugu News Paper for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కన్

103158 GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౧౫ } ప్రమాదూతనామ సంవత్సర మార్గశీర్ష బ॥౫ బుధవారము 10—12—36 { సంచిక ౫౭

గోలకొండ ముద్రాక్షరశాల

ప్రశస్తమైన అచ్చుపనులు

తెనుగు ఇంగ్లీషులో అందముగా ముద్రించెదము.

గోలకొండ ప్రెస్ హైదరాబాదు

అన్ని విధములైన యంత్రసామానులకు ముఖ్యముగ పంపుస్థలము

ధరలు ప్రతిశతి ౧౦ నుండి ౨౫ వరకు తగ్గింపబడినవి కనుక దీనినుండి లాభము పొందుడు

బియ్యము, నూనె, పిండి

మిల్లులకు ఉచితముగ

ఆలోచన

ఎస్టిమేట్లు చెప్పబడును



దిగువ వారిని విచారించుడు

పాట్ని అండుకో

Patnay & Co.

James Street, Secunderabad.

Branch Sadar Bazar, Parbhni.

యంత్రసామానులు పంపు పాట్నియర్లు


జేమ్సువీధి సికింద్రాబాదు

బ్రాంచిసదర్ బజారు పర్భిని

(BREAK PILLS)

బ్రేక్ పిల్సు

ముసలివాండ్రను యౌవనవంతులుగా జేయును



పలుచబడిన వీర్యమును గట్టిపరచును ఎక్కువసేపు బలమును కలుగజేసి సంసారసౌఖ్యమునకు అవకాశ మిచ్చును శరీరమునకు తేజస్సు కలుగజేయును ఎటువంటి సుఖసంబంధమైన జాడ్యములైనను జేరజాలవు. 1 గంటలో ఏటి అద్భుతశక్తిని కనబరచి ఆనందమును కలుగజేసి స్త్రీపురుషులను తనివితీరా ఆనందించు వైరాగి చిటుక రసవిష గంధకాదులు కలియలేదు గొడ్రాండ్రకైనను సంతానము కలుగును. 20 మాత్రల సీసా రు. 2-0-0, 60 మాత్రల సీసా రు. 5-0-0

సెగలకు జర్మనీ ట్యూబులు 30 పెట్టె రూ 2—9—0 పోస్టేజి వేరు ఆర్యవైశ్య ఆశ్రమం, చికాకోల్ సిటి, (గంజాంజిల్లా

స్వరాజ్యమునకుగా! సిల్కువంటి మజిలీను తాన్లు కారుచౌక!!

45 అంగుళముల వెడల్పు 12 గజములది 6 కమీజులకు సరిపడును రూ 7—8—0 లు దొరలు మిక్కిలి ప్రీతిగా వాడుచున్నారు. అన్నికాలములలోను వాడతగినది కష్టముల ఆకారములు వనితసమైనవి 15 అంగుళముల పొడకొలతగల 6 కమీజుల పెట్టె రు 9—0—0 అక్కరలేనిచో ఖరీదు వాపసు చేతుము శ్రీకాకుళం మజిలీనులకు పేరువడసినది 7 గజంల 2 చీరెలు రూ 7—8 Gupta & co Chicaoole City

బంగారు హనుమాను మంత్రకవచము

భూమండలమున యెందరో మహాపురుషులు కలరని నిర్ధారణకు మా కవచమొక నిదర్శనముగా దిగంబర యోగిపుంగవుని మహామంత్రములచే యెవరికోరికలు కొనసాగవు సందేహమున్న వారికి యీసమయము దాటిపోయినవెనుక విచారించుట వింతగాదు బ్రహ్మరాక్షసులు, శాకినీ, ఢాకినీ బాలారిష్టములు ఈకవచము ధరించిన బాసిపోవును గొడ్డువాండ్రకు సంతానమును, బీదలకు ధనమును, నిరుద్యోగులకు ఉద్యోగమును, విద్యార్థులకు తెలివితేటలును, విటకాండ్రకు వశీకరణమును, వేశ్యలకు నారోగ్యమును, రాజులకు జయము, అనారోగ్యులకు నారోగ్యమును చేకూర్చుననుటకు సందేహింప నవసరములేదు కోరికలను ప్రసాదించుటలో కల్పవృక్షమును మించును వేలకొలది యోగ్యతాపత్రములు మావద్దగలవు మానవులలో యెట్టిశక్తి నైనను గలదని పురాణములు శోధించువారికి తెలియకపోదు త్రిశంకుడు విశ్వామిత్రుని మహామంత్రశక్తిచే స్వర్గమునకు బంపబడెను విశ్వామిత్రుడు మానవుడని యెల్లరెరింగిన విషయమే, ఈసమయము మించిపోయినచో దొరకుట అసాధ్యము

రాజోపు సంగతులు ప్రశ్నలకు రూ1 జవాబుచూడు మేలుబంగారు హనుమాను కవచము ఖరీదు రూ 5—0—0 వెండిది రూ 2—0—0

వసిష్ఠిరామకవచము (స్పెషల్) బంగారుది స్పెషలు ఫీజు 8—0—0 డిటో రాగిది 2—8—0

పండిట్ ఆర్యవైశ్యాశ్రమము, నాగావళీవద్ద చికాకోల్ సిటి (గంజాంజిల్లా)

కలరా కలరా

నలువైపుల కలరా వ్యాపించినది కాని పరమేశ్వరుని కృపవలన

జిందా తిలస్మాత్

దానితో నెట్లు పోటీ చేయుచున్నదో చూడుడు

[illegible] మాకిట్లు వ్రాయుచున్నారు —

[illegible] కలరా [illegible] ప్రాణములపై [illegible] జౌషధమును క్రమముగ నుపయోగించి [illegible] ఆరోగ్యమును జెందిరి

దీనినిబట్టి మేము [illegible] కలరా పేరు సంభవించినపుడు జిందాతిలస్మాత్ యొక్క ఒక చుక్క [illegible] ఇచ్చినను ఈ వ్యాధి అంటదని తెలుపుచున్నాము

[illegible]

కార్ఖానా జిందా తిలస్మాత్

Zinda Tilasmath

కాచిగూడ, హైద్రాబాదు (దక్కన్

స్థాపితము

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్ 1923

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము శాఖలు కాకినాడ హైద్రాబాదు దక్కన్

కరెంటు ఎకౌంట్సు రూ 100 అంతకుపైని మొత్తములతోను తెరువ వచ్చును జనవరినుండి జూన్ వరకు సం॥ నకు రూ 21/2%, జూలై నుండి డిసెంబరు వరకు సం॥నకు 2% చొప్పునను, నెలసరికనిసవు నిలువ మొత్తములపై వడ్డీయివ్వబడును హాలీఎకౌంటు మీద జూలై నుండి డిసెంబరుతో అంత్యమగు ఆరునెలలకు వడ్డీఇవ్వబడదు ఒకొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దార ఖాతా తెరువ వచ్చును

సేవింగ్సు బ్యాంకు ఎకౌంటు రూ 5తో తెరువవచ్చును కల్దారు ఎకౌంట్లపై నూటికి సం॥ నకు 41/2, హాలీ ఎకౌంట్లపై నూటికి సం॥నకు రూ 4చొప్పునను, ప్రతినెలలో వ తేదీ మొదలు మాసాంతము లోగా, రూ 3000 లకు మించక నిలువయుండు కనీసపు మొత్తములపై వడ్డీఇవ్వబడును ఒకొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దార్ ఖాతా తెరువవచ్చును

ఫిక్సెడ్ డిపాజిట్లు రూ 5000 వరకూ ఒక సంవత్సరమునకు 41/2% ఇవ్వబడును ఇంతకు మించిన మొత్తములకు గాని సంవత్సరముకన్న ఎక్కువ కాలము నిలువ యుంచబడు మొత్తములకు గాని ఇవ్వబడు రేట్లువివరము, బ్యాంకునందు తెలిసికొనవచ్చును

బ్యాంకు ఆదివారము తప్ప ప్రతిదినము 9 గంటలు మొదలు 3 గంటలు } వరకు తెరచి
శనివారము 9 గంటలు మొదలు 1 గంట } యుండును

డి. ఎన్. శాస్త్రి ఎ. ఎ. సర్ట్. ఎ ఐ బి సెక్రటరీ } ఎస్ ఎమ్. ఎస్ విజయం ఏజంటు

మీ ప్రాంతములో

ప్లేగు జాడ్యము

ప్రబలినట్లు యేమాత్రపు సూచన లగుపడినను వెంటనే

వైద్యరత్న పండిత డి గోపాలాచార్యులవారి సుప్రసిద్ధ మహామారి నివారకౌషధములగు

ప్లేగుమంది పానకము (రిజష్టర్డు)

శతధౌతఘృతము

అను ఔషధముల దగ్గరుంచు కొనుట శ్రేష్ఠము ఈ ఔషధములు ముప్పదియెందు సంవత్సరములనుండి భారతదేశము నందన్ని ప్రాంతములందును ఉపయోగింపబడుచుండుటే గాక తాలూకా జిల్లా బోర్డులకును, మ్యునిసిపాలిటీలకును, పారిశుధ్య శాఖవారికి నిత్యావసరములగు చున్నవి వ్యాధి ఎంత తీవ్రదశయందున్నను యీ మందులు వెంటనే జబ్బు బాగుగును ప్లేగు ప్రబలు వరకును ఆగక వెంటనే ఒక్క పెట్టె దగ్గరుంచు కొనుట యుక్తము

పెట్టె 1 కి రు 1-2-0 మాత్రమే

ఆయుర్వేదాశ్రమము

151, గోవిందప్ప నాయకవీధి

తపాల పెట్టె 287, మదరాసు.

టెలిగ్రాము — పండిట్ మదరాసు

ఏజంటు —

ది రామకృష్ణా స్టోర్సు
మార్కెట్టువీధి సికింద్రాబాదు

రాత్రింబగలు మోటారు టాక్సీలు లభించును.

కరీం మోటారు టాక్సీ

టె. న. [illegible] హైద్రాబాదు స్టేషను నాంపల్లిరోడ్డు

వ్యవసాయాభివృద్ధి మార్గములు

(శ్రీయుత సర్వోత్తమ రావుగారు)

౧

భారత దేశమున జనులకు వ్యవసాయమే జీవనాధారము. ఇచ్చట నూటికి తొంబది మంది వ్యవసాయ వృత్తి వలననే జీవించుచున్నారు. అట్టిచో ఈ దేశమున వ్యవసాయాభివృద్ధిని దృష్టి యందిడుకొని రైతు సోదరులకు వ్రాసిన మూలముగనేమి, బోధనా పద్ధతుల చేతనేమి వ్యవసాయ పద్ధతుల గురించి బోధించుట లాభదాయకము కాక పోదు. ఈ వ్యాసమునందు అత్యంతావశ్యకములుగ కనపించుచున్న నూతన విషయము లనేకములు చెప్ప బడక పోవచ్చును. అయినను నేను చెప్పు విషయములు, రైతుల యాభివృద్ధికై అవసరమని తలంచెదను. నేను తెలిపిన లోపములలో కొన్ని కొంత శ్రద్ధతీసుకొనిన చో తొలగిపోవును. మరికొన్నిటికి మాత్రము కొంత వ్యయమును భరించ వలసి వచ్చునేమో! కాని ఫలితమును దృష్టి యందుంచుకొనిన యెడల ఈ మాత్రపు వ్యయ ప్రయాసము లకైన ఓర్చుకొనుట తప్పనిసరి యని తోచును. ఇందు వివరించిన కొన్ని మంచి పద్ధతులు రైతులయందు నిదివరకే వాడుక యందున్న వనుటలో అతిశయోక్తి యేమాత్రము లేదు కాని "ఆయా పద్ధతు లెందుకొరకు వాడుక యందున్నవి" "వానివలన లాభములేవి" యని మన రైతుల నడుగు నప్పుడు వారు నిరుత్తరులగు చుందురు కావుననే ఈ చిన్న వ్యాసము ద్వార రైతులకు శాస్త్రీయ జ్ఞానము కలుగజేయుటకు ప్రథమ ప్రయత్నము నొనర్చితిని దీనిని చదివి వారు లాభకరములగు మంచి పద్ధతులను ఆచరణయందుంచుటకు ఎక్కువ ప్రీతితో ప్రయత్నించెదరని నా ఆశయము.

మన భూములయందు పండు పంటల పెంపుచేయవలయు ననిన ఎన్నియో ప్రయత్నములు చేయవలసి యున్నది. అందు అన్నిటికన్న భూమి సత్తువ తగ్గకుండ కాపాడుట ముఖ్యము. మనమెంతో కాలమునుండి భూమిని ప్రతి సంవత్సర మెన్నియో మారులు దున్నుచున్నాము కదా! దీనివలన మన యుద్దేశమేమి? భూమిని పోతముచేయ వలయుననియే! కాని మన యుద్దేశము పూర్తిగ నెరవేరుట లేదు. కారణమేమన, రైతు సోదరుల అశ్రద్ధ వలన ప్రతి సంవత్సరము బాగుగా దున్నిన భూమిలోని ముఖ్య భాగము వర్షధారలకు కొట్టుకొని పోవుచుండును. భూమి యొక్క సారమును వృద్ధిచేయ వలయు ననిన గాని, లేక తగ్గకుండ కాపాడుటకు గాని భూమి పైభాగము వాన నీటికి కొట్టుకొని పోనీయకుండ యాపియుంచుట యవసరము. ఇందునకు ప్రథమ ప్రయత్నము, సాధ్యమగు నంత వరకు భూమిని గుంత మిట్టలు లేకుండ సమా పరుచుటయే. మన రైతు సోదరులు ఈ విషయమున లేశమాత్రమైనను శ్రద్ధతీసుకొనుచున్నట్లు గనుపించకున్నది. ముఖ్యముగా మొరం (ఖుష్కి) భూములును, తోట గెట్టులును ఈ లోపముచే చాల నష్టమునకు పాలగు చున్నవి. సంవత్సరముల కొలది యిట్టి స్థితియుండే యుండుటచే యెంతనష్టము కలుగు చున్నదో ఈ క్రింది పట్టిక చూచిన తెలియ నగు.

౧ వాననీరు మిట్టప్రదేశము నుండి వంపునకు ప్రవహించును, గాన సారవంతమగు మిట్టభూమి యంతయు వంపునకు కొట్టుకొని పోయి గలుసు మాత్రము మిగిలియుండును. అందు నాగలిచే దున్నుటకు కూడ వలనపడదు.

౨ వంపు ప్రదేశమందు నీరునిలిచి అలికిన పైరును చెఱచివేయును.

౩ భూమి మిట్ట పల్లములుగా నుండి కొంత సారవంతముగను కొంత సారహీనముగను మారుచుండును గాన పంట యొకే విధమున పండజాలదు.

౪ సమముగా లేని భూమియందు పోతము చేయుటకు సరిగా వీలుండదు.

౫ మిట్ట ప్రదేశమంతయు సారహీనమై పోవును గాన చెలుకలోని పైరంతయు యొకేవిధమున పెంపొందక చూపరులకు కూడ వసహ్యము కలుగచేయు చుండును.

౬ కోతయందు కష్టము కలుగును. భూమిని సమముగా చేయుటకు డ్రాగ్ స్క్రేపర్ DragScraper (భూమిని చదునుపరుచుయంత్రము) అను యంత్రము చాల యుపయోగకారి. దీనిని యొకజత యెద్దులచేత నైనను లేక దున్నపోతులచేత నైనను నడుపవచ్చును. మునుముందు నాగండ్లచే భూమినంతయు మెత్తగాదున్ని పిమ్మట పైచెప్పిన యంత్రముచే సమముగ చేయవలెను. ఈ యంత్రము కిర్లోస్కరు కంపనీనుండియు మెసర్సు రాన్సంటెన్సు మెకెన్లినుండియు దాదాపు రు ౩౦ ల కు దొరకును. ఈ యంత్రము చేలవరకే నుండును. దీని నెద్దకుకట్టిన మిట్టలపై నుండు మంటిని నిది కోసికొనిపోవును. దానిని క్రిందు దలలందు ద్రుమ్మరించెదరు. ఈ యంత్రమును మన కమ్మరివారు చేయగలరు. గ్రామములో ఒక్కరు దీని నొకదానిని కంపెనీనుండి తెప్పించి యా నమూనాపై కమ్మరివారితో కావలసినన్ని చేయించుకొనవచ్చును. మన కమ్మరవారు చేసిన సుమారు ౧౫ రూపాయలలో నెరవేరగును.

చాలా వంపుమిట్టలుగల కొన్ని చిన్న భూములయందు వర్షపునీరు వాగులుగ ప్రవహించి భూమిని కోయుచు యుండును. మరియు కోసివేయబడిన నేలయందు పైరు చేయుటకు వీలుండదు. ఇట్టి నష్టమును తప్పించుకొనవలయునన్న నేల చెలుకలోని నీరు నెమ్మదిగ పోవలయును. మిక్కిలి రానివ్వకుండ గట్టు (వాదు) నుండియే తొలుత తీయుట అవసరము. చెలుక యొక్క పొలి భాగము యందు కూడ అచ్చటచ్చట అవసరమైన చిన్న చిన్న వాగులు వాగులుగా పోనీయకుండ కట్టుదిట్టములు చేయవలయును. ఈ విధముగ రైతులందరు తమ తమ భూముల విషయమై జాగ్రత్త పుచ్చుకొనినచో ఈ వాగుల నష్టమునుండి బయటపడవచ్చును.

మన (తరి) భూములు కూడ చాల హీనస్థితిలో నున్నవి. వరి పొలములలోని మళ్లు పెక్కులు కొన్ని వంకర టింకరగ నుండి కొండిపూలతో కూడి యుండుట కూడ అందుకు మూలము. కొన్ని మళ్ల యొక్కమైన తీరుగ లేకుండ ఇరుకుగా నుండి మధ్య ప్రదేశము వెడల్పుగా నుండును. ఇటువంటిచో భూమిని సరిగా దున్నుటకు వీలుండదు. పశువులకు మరలి మరలి తిరిగి దున్నునప్పుడు చాల కష్టము కలుగును. వీనిని సమముగా చేసి విశాలమగు మళ్లుగా చేసిన యెడల పనిచేయుటకు సులభమే కాక పంటకూడ మిగుల వృద్ధిచెంద గలదు.

భూమిని సిద్ధపరచుట

మంచిపంటను బడయవలయుననిన భూమిని సరిగా దున్నుట ముఖ్యమైన విధి. మనమెంత యెరువు వైచి యెంత నీరు కట్టినను భూమిని మెత్తగా దున్ని గడ్డిగాదము చంపి పరిశుభ్ర పరచని పక్షమున, మన కష్టమంతయు వ్యర్థమగును. బాగుగా పోతముచేయని భూమియందు పైరుయొక్క వేళ్లు భూమిలోనికి చక్కగా వ్యాపింపనేరవు. అందుచే పైరులకు సరియగు ఆహారము దొరకదు. భూమిని సిద్ధపరుచునప్పుడు మనము కొలది కాలములో ఎక్కువపనిని చేయు పద్ధతిని అవలంబించవలెను.

ఈ యుద్దేశము, నవీన పరికరములగు, ఇనుపనాగలి, క్రేటో మీటర్, బఖర్ మొదలగువానిని వాడుటచే సిద్ధించునని అనుభవము వలన తెలియుచున్నది. నవీన యుగములో క్రొత్త పరికరములు అవసరము గుర్తించబడి వానిని సర్వసాధారణముగ నాటుకొన్నాము. గొనితెచ్చుటయే, వాని యుపయోగత్వమునకు ప్రబల నిదర్శనము. కర్ర నాగలితో రెండుదినములు దున్నినంత భూమి ఇనుపనాగలిచే యొకే దినమున దున్నవచ్చును. ఇనుపనాగలి చాలు కట్టె నాగలి చాలుకన్న లోతుగను వెడల్పుగ నుండుటయే కాక, మట్టి వెనువెంట తిరుగవేయు బడుచుండును గాన భూమికుండు ఫలసారము మరిగా మొలకెత్తిపోవుట ఇందుచేమనకు కానవచ్చును కాదు.

భూమిని మెత్తగ దున్నుటయే కాక సకాలమునకు దున్నుటకూడ అవసరము. మన దేశమున పునాసపైరులు అనగా సజ్జ, కొఱ్ఱ మొదలగునవి చలికాలము వరకు కోయబడును. వాని కోతయైన వెంటనే చలికాలముండే భూమిని మెత్తగా దున్నుట యవసరము. తదుపరి యెండకాలమందు రెండవ సారి దున్న వలయును. పట్టి దుక్కియైనను కష్టపడి దున్నుటయే చాల లాభకరము. వేసవి కాలపు వేడిగాడ్పు గఱిక, తుంగ మొదలగు మొండిగడ్డి వ్రేళ్లను నాశ్న చేయును. పైగు కోతపడి పిమ్మట భూమిలోదాగుకొను పురుగులుకూడ చచ్చును. ఎండకాలమందు భూమి దున్ని యుంచుటచే దుక్కి చక్కగా నుండి యుండును. కనుక వర్షాకాలపు వాననీరు అంతయు దానిలో ఇంకిపోవును. ఇందుచే భూమి మిగుల సారవంతముగ మారిపోవును. పంటయందు యెక్కువ అభివృద్ధి కాక తప్పదు. దుక్కి దున్నని భూమి యందు పడిననీరు యెక్కువ భాగము దొరలి పోవుచుండును గాన ఆభూమికి అంతగా లాభము కలుగ నేరదు. నేను చేసిన సూచన ప్రకారము ఆచరించుటకు నిజముగా కొంత ఆయాస పడక తప్పదు కాని దూరదృష్టి గల రైతు సోదరులు ఆకష్టమును లక్ష్య పెట్టరని నా ఆశయము.

———

ఫెడరల్ కమిటీ విచారణ
స్వదేశ సంస్థానములు

సమదర్శిని పత్రికయందు వెల్లాల రామకృష్ణ శాస్త్రి గారిట్లు వ్రాయుచున్నారు —

గత వారము దినములు రౌండుటేబిలు సమావేశ విషయమై భారతదేశమున కందుచున్న వార్తలు ఎంతమాత్రము ఆశాపూరితముగా లేవనియే చెప్పవలసియున్నది ముఖ్య మాత్రముపై బ్రిటీషు ప్రభుత్వ అధికారులనుండి ఎట్టి నిశ్చితాభిప్రాయములు వెలువడకున్నను స్వదేశ సంస్థానములుకూడ అఖిలభారత ఫెడరేషనులో చేరుటకిచ్చగలవని స్వదేశ సంస్థాన ప్రతినిధులు దెలుపుటలోడనే యూనిటరీ విధానమును సమర్థించుచున్న గౌ॥ శ్రీనివాస శాస్త్రిగారు పరిశారణముల వల్ల తమ అభిప్రాయములను మార్చుకొని ఫెడరల్ విధానమును సమర్థింప కంకణము గట్టుకొనిరో ఇందులకు ...త్తరు సప్రూ గారి కారణముల వల్ల తమ అంగీకారమును వెలిబుచ్చిరో శాంకీ ప్రభువుగారు సూచించిన ౧౨ సూత్రములకు ఉపోద్ఘాతముగా అధి వే స్వాతంత్ర్యము అను పదము చేర్చుటవలననే మోసము వాటిల్లునని భారతీయ ప్రతినిధులగు శ్రీయుతులు సప్రూ సి పి రామస్వామి అయ్యరు మొదలగువార్లు ప్రాతికూల్యమును జూపిరో విశదముగాగోచరించుచున్నది ఇప్పటివఱకును అందిన వార్తలనుబట్టిచూడ స్వదేశ సంస్థానాధిపతులు బ్రిటిషు సంబంధము ఎంత మాత్రము తగ్గని సందర్భములోను వారివారి సంస్థానములపై వారికనున్న అధికార ప్రాబల్యములో ఏలాటి లోపము కలిగించుకొనవని పక్షమున వారు ఫెడరల్ విధానమునకు సంబంధించిన స్కీమును తయారుచేయ నిచ్చగించుచున్నారేగాని బ్రిటిషు దేశమునకు భారతదేశమునకును ప్రస్తుతమున్న సంబంధము సడలిపోవునట్టి విధానమును ఏర్పరచుటయందు గాని లేక తమ సంస్థానముపై ప్రస్తుతము చలాయించుచున్న అధికారమును తగ్గుదల గావింప ప్రయత్నించు విధానముతో గాని యేకీభావము కలిగించుకొనిరని తెలియుచున్నది హైదరాబాదు సంస్థానమునకు సంబంధించిన సర్ అక్బర్ హైదరీగారు స్వదేశ సంస్థానములు బ్రిటిషు ఇండియాతో యేకీభవించి అఖిల భారత ఫెడరేషనులో చేరుట కిచ్చగించు విధమున ఒక విధానమును వారుగారు చేసిరనియు అందు ఆర్థిక విదేశ సైన్య సమస్యలకు సంబంధించిన శాఖలపై సార్వభౌముని కధికారముండవలయుననియు స్వదేశ సంస్థానములకును బ్రిటిషు ఇండియాకును వర్తించు సమస్యలపయి ఫెడరల్ అసెంబ్లీకి బాధ్యత వహించు ఫెడరల్ కార్యనిర్వాహక వర్గమునకు అధికార ముండవలయునని తెలియుచున్నది

ప్రస్తుత భారతదేశ పరిపాలనా విధానము క్రింద రాష్ట్రీయ ప్రభుత్వములకు గాని లేక కేంద్ర ప్రభుత్వమునకు గాని స్వదేశ సంస్థానముల పయి ఏలాటి అధికారములేదు స్వదేశ సంస్థానములకును సార్వభౌమునికిని గల ఒడంబడికల ననుసరించి భారత దేశములో సార్వభౌముని, ప్రతినిధియగు రాజప్రతినిధి గారికి మాత్రము స్వదేశ సంస్థానములపై అధికార మున్నది, ఈ యధికారము స్వదేశ సంస్థానములవారు అఖిల భారత ఫెడరల్ విధానములో చేరినను, చేరకున్నను, తగ్గునదిగాదు అధికారము తగ్గినను, తగ్గకున్నను—బ్రిటీషు ఇండియా విధానములో మార్పు గావించుటకు ఏలాటి ఆటంకములు గలుగజాలవు అంతరంగిక పరిపాలనా విషయములలో స్వదేశ సంస్థానాధీశులు నిరంకుశాధికారముగలిగి స్వేచ్ఛగా పాలించుచున్నారు ఇట్టి అధికారములో బ్రిటీషు ఇండియా వారుగాని లేక ఫెడరల్ అసెంబ్లీ వారుగాని జోక్యమును కలిగించుకొనుటకు స్వదేశ సంస్థానముల వారు ఎన్నటికిని అంగీకరింప జాలరనుట నిర్వివాదాంశము ఇక ఆర్థికముగాగాని లేక రాజకీయముగా గాని రాష్ట్రీయ ప్రభుత్వములకును స్వదేశ సంస్థానములకును ఏలాటి సంబంధములు లేవు స్వదేశ సంస్థానములకును బ్రిటీషు ఇండియా ప్రజలకును సంబంధించిన అఖిలభారత సమస్యలపై ఫెడరల్ అసెంబ్లీకి అధికార ముండును కదాయని యోచించు సందర్భములో బ్రిటీషు ఇండియాతో పాటు స్వదేశ సంస్థానములలో కూడ పన్నులు విధించుటకు సంస్థానాధీశులు అంగీకరించరు అంతరంగిక పరిపాలనా విధానములో బ్రిటిషు ప్రభుత్వము వారుగాని లేక ఫెడరల్ అసెంబ్లీ వారుగాని ఏలాటి జోక్యమును గలిగించుకొన గూడదనియు ఆవిషయమునకు సంబంధించినంతవఱకు స్వదేశ సంస్థాన పాలకుల అధికారము నిరంకుశముగనే యుండవలయుననియు మొదటనుంచియు గోరుచున్నారు ఇదియునుగాక సైన్యము శాఖ, ఆర్థికశాఖ, విదేశాంగ శాఖలపై సార్వభౌముని ప్రభుత్వము వారికే అధికారము యుండవలయునుగాని ఫెడరల్ అసెంబ్లీకి ఎంతమాత్రము అధికారము యుండకూడదని వాదించుచున్నారు

కనుక పై సందర్భములను దీర్ఘముగా యోచించిన పై దెలిపిన షరతులతో స్వదేశసంస్థానాధీశులు అఖిలభారత ఫెడరేషనులో చేరుటవల్ల బ్రిటిషు ఇండియావారికి ఎంత మాత్రము లాభము చేకూరబోవుటయేగాక మీదు మిక్కిలి హానియే చేకూర వచ్చును. మరియును స్వదేశ సంస్థానముల వారు ఒక నియమితకాలమును సూచింపక, ఆర్థిక, సైన్య విదేశశాఖలు సార్వభౌముని ఆధీనమునందే యుండవలయునని సూచించుటవల్ల ఎటువంటి రాజ్యాంగవిధానమును నిర్మించినను సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వమును బ్రిటిషు ఇండియా ప్రజలనుభవింపజాలరనుట యందెంతమాత్రము సందియ ముండబోదు ఇట్టి పరిస్థితులలో, కెనడా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా దేశములు అనుభవించుచున్నటువంటి అధినివేశ స్వాతంత్ర్యసంపాదనవిషయమై తమ సర్వశక్తులను కేంద్రీకరించి బ్రిటీషు అధికారులతో వాదించుటకు మారుగా గమ్యస్థానము నంగీకరింపని విధానమును చర్చించుచూ ఆకాశహర్మ్యముల గట్టుచున్నామని భావించుచు భారతదేశ ప్రతినిధులు కాలము గడుపుచుండుట చాల యాశ్చర్యముగా యున్నది పై షరతులపై అఖిలభారత ఫెడరేషనులో చేరెదమని స్వదేశ సంస్థానములవారు సూచించినంతటితోనే యూనిటరీవిధాన పద్ధతికన్న ఈ ఫెడరల్ సమస్య ఏ విధముగా యుత్కృష్టమైనదని శ్రీనివాస శాస్త్రిగారు అభిప్రాయమును మార్చుకొనిరో సప్రూగారు లేవిధముగా శ్లాఘించిరో ఊహించుకొనుటకు సాధ్యము కాకయున్నది కొంతకాలమున కయినను గమ్యస్థానముచేరుట కనుకూలపడు రీతి మాంటిగ్యూగారు 1919 ఇండియా చట్టముద్వారా పునాదులను వేసియుండగా అట్టి పునాదులను పెకలించి ఆ చంద్రతారాకముగా గమ్యస్థానము చేరుట కననుకూలపడని ఫెడరల్ విధానమును పూదించిన సైమన్ గారు సంతృప్తి కొందక మాంచెస్టర్ విశ్వవిద్యాలయములో "భారతదేశ రాజ్యాంగవిధానము" అనువిషయముపైయుపన్యసించుచూ "మాంటిగ్యూ ప్రభువుగారును, ఛెమ్సుఫర్డ్ ప్రభువు గారును అఖిలభారత ఫెడరేషన్ వంకకు భారత రాజ్యాంగ విధానమును మార్పుగావించుట ముఖ్యమని గ్రహింపలేదని చెప్పుట వారికి అన్యాయము చేసినట్లగునని నుడివి వారంతకు తాము సంతసించిరిగాని మాంటెగ్యూ గారు ఆ తరుణములో సజీవులై యుండినచో తాము భారత దేశగమ్యస్థానముకై జేసిన పునాదులపైనయేగాని పెగారు పెకలించి సమాధులకు ఎ తగా వగచియుండురో మాంటెగ్యూగారి డైరీలోని విషయములను గ్రహించిన వారికిబోధపడును ఇట్టి సందర్భములో భారతదేశ ప్రతినిధులు ప్రధాన సమస్యను మఱచి తక్కిన సమస్యలను చర్చించుటలో కాలము గడప కుందురనికోరు చున్నాము

ధనము కీర్తి ప్రతిష్ఠలకై వెచ్చింపబడుచున్నది

నా ఓటో సుగంధరాజ్ ప్రపంచమునందు ప్రసిద్ధి నొందినది దీని సువాసన ఎన్ని వారములకు మార్పుజెందుటలేదు మనస్సుకు ఉత్సాహము ... కష్టంతోషము కలిగించి ప్రతిరోజు ... బుడ్డి 1కి ధర రు 0_7_0 12 బుడ్లు ఒకేసారి కొనువారికి 3 సొగసైనవి ... జేబు గడియారములు 2 జేబి పాకెట్టు గడియారములు ఒక ... మానుగా పంపబడును ఈ పార్సలుతో 10 సం॥లకు గ్యారంటీపత్రము పంపబడును ఈ గడియారములు మాత్రమేగాక ఒక మేలైన ఫౌంటెన్ పెన్ కలము, ఒక మేలైన టార్చిలైటు ఒకజత పంపుశోడ్లు ... ఉచితముగా పంపబడును ... విపరములకు ఈదిగువ విలాసమునకు వ్రాయవలెను

శర్మా బ్రదర్సు అండు కో, పోస్టుబాక్సు నెం 6795, బాబాబజారు (పక్షర్)నం 106 కలకత్తా

అన్ని కాలాకాలలో యేజెంట్లు కావలెను

కేశవాంజనము

బుడ్డి 1 కి 0_4_0
డజను 1 కి రు, 2_8_0

అన్ని విధములగు నొప్పులను సంహరించునది తలనొప్పుల మాన్పును వాయువు పోట్లు బాపును పార్శ్వపు నొప్పుల బారదోలును పోట్లను పోగొట్టును దెబ్బలకు ఔషధము, కాళ్ళ రూపుమాపును, దగ్గును తగ్గించును ... చెముట పట్టుట వలన శరీరమున దలి ... నొప్పుల తగ్గించును, ప్రతియింట నుంచవలసినది

కేశవాంజన్ డిపో, తిరుపతి

స్థానిక వార్తలు

విద్యాశాఖ ప్రకటన

విద్యాశాఖను డి రెక్టరు ఈ క్రింది ప్రకటనను [illegible] గావించి నట్టు [illegible] చేయబడినది —

కొన్ని స్కూళ్లలో ఉపాధ్యాయులు [illegible] వ్యాసముల కు [illegible] తర గ్రంథములు ప్రకటించుచున్నారు. ఈ విషయమును గూర్చి బాగుగ ఆలోచించుకుండుట చేయుట [illegible] బాధ్యత [illegible] విద్యా వార్థులకు [illegible] ప్రమాదకరముగ [illegible] ఉన్నది.

అట్టి గ్రంథములను [illegible] ప్రభుత్వాధికారుల [illegible] సంబంధము ఇంతియుకాక [illegible] వ్యాఖ్యానములను వ్రాయుటచే ఉపాధ్యాయుల యొక్కయు విద్యార్థులయొక్కయు విద్యాభివృద్ధియు కూడ [illegible] విద్యాశాఖాధ్యక్షులకును ఉపాధ్యాయులకును విద్యార్థులకును తెలియచేయునదేమనగా ఏదేని వ్యాఖ్యానమును ప్రకటనార్థము పంపదలచిన అసలు ప్రతిని విద్యాశాఖాధ్యక్షుల కార్యాలయమునకు పంపి దానిని ప్రకటించుటకై అనుమతి పొందవలయును. హైదరాబాదు టెక్స్టుబుక్కుల కమిటీ [illegible] ప్రభుత్వముచే అంగీకరింపబడిన పుస్తకముల విద్యార్థులకు ఉపాధ్యాయులకు బోధనాపద్ధతిని గూర్చియు విద్యాపద్ధతిని గూర్చియు వ్యాఖ్యానముల వ్రాయుటకు అనుమతి కలదు.

బహిరంగసభ

బహిరంగ సభలగూర్చిన గస్తీ అమలులోనికివచ్చి సంవత్సరము గడచినందున దానిని రద్దుచేయుటకై ప్రభుత్వమువారిని ప్రోత్సహించుటకును [illegible] ౧౩ వ తేది సాయంత్రము [illegible] జరుగును

సారాయి త్రాగుటచే మరణించుట

మొన్నటి శుక్రవారమునాడు [illegible] అతిమాత్రము [illegible] తప్పత్రాగెను. [illegible] సాయంకాలము [illegible] స్నేహితునితో [illegible] సారాయి త్రాగవలెనని పందెముకట్టి [illegible] సారాయిని గ్రోలుటచే వెంటనే స్పృహతప్పిపోయెను. [illegible] ఎంతో ప్రయత్నించిరి కాని [illegible] ౧౦ గంటలకే మరణించెను.

స్వదేశీలీగు సభ

[illegible] సాయంత్రము [illegible] గంటలకు [illegible] పండిత కేశవరావుగారి యాజమాన్యమున స్వదేశీలీగు [illegible] సభ జరిగెను. సుమారు ౪౦౦ మంది ప్రేక్షకులు వచ్చి యుండిరి. రామచంద్రరావు [illegible] హైదరాబాదు [illegible] విషయమును గూర్చి [illegible] ఉపన్యసించుచు ఇట్లు తెలిపిరి —

హైదరాబాదు నగరము [illegible] దేశమంతయు [illegible] చెప్పుటకు [illegible] దేశాభిమానులు [illegible] గ్రామములలో [illegible] పరిశ్రమ [illegible] ప్రభుత్వము [illegible] లాభము కలుగుటలేదు [illegible] విద్యాభివృద్ధి జరుగవలెను. [illegible] ప్రజలు [illegible] వ్యాపారము [illegible] కార్యములలో లాభము పొందగలరు [illegible] ప్రజలు [illegible] పంటలు [illegible] ఎక్కువ [illegible] ఇతరదేశములనుండియే దిగుమతియగుచున్నవి [illegible] విద్యాధికులు సేవకొరకు [illegible] చేయుచున్నారు [illegible] గ్రామవాసుల అభివృద్ధికై [illegible] దేశాభివృద్ధికి [illegible] లాభము [illegible] స్వదేశీ [illegible] దేశము [illegible].

[illegible] సభ [illegible] రాష్ట్రము [illegible] ఇంగరంటతో సమ్మాన్యము [illegible] పారిశ్రామిక [illegible] ఉన్నది [illegible]

వివిధవార్తలు

వల్లభభాయి పటేలుగారి స్థితి

పటేలుగారి మూత్రపిండము [illegible] ఉన్నది [illegible] ప్రతినిధికి [illegible] తెల్పిరి —

పటేలుగారి గూర్చి [illegible] బాధపడుచున్నారు [illegible] పరీక్ష [illegible] చేయవలసియుండెను [illegible] చేయుటకు [illegible]

పురుషోత్తంగారు [illegible] డాక్టరులను [illegible] స్వంత రాష్ట్రమునకు పటేలుగారిని [illegible] కోరుచు లేఖ కూడ వ్రాసియున్నారు.

[illegible] ఆసుపత్రిలో పటేలుగారి [illegible] వార్డులో ఉంచిరి [illegible] యున్నారట.

వల్లభభాయి గారి అరెస్టు

కాంగ్రెసు కార్యనిర్వాహకులకు [illegible] అహమదాబాదు [illegible] పోలీసు [illegible] బొంబాయికి వచ్చిరి. వీరు [illegible] ప్రారంభించి ఉపన్యసించినందు బొంబాయి పోలీసువారు అరెస్టుచేయుటకు [illegible] బొంబాయి పోలీసు [illegible] వీరిని అరెస్టుచేసిరి. వీరిని [illegible] చీఫ్ ప్రెసిడెన్సీ మెజస్ట్రేటుగారు పోలీసువారి కేసు గూర్చి విచారించుటకు ఒకవారము పట్టునని వీరిని [illegible] జైలులో ఉంచుటకు ఆజ్ఞాపించిరి.

[illegible] చేయుదగిన భూమి [illegible] ఎకరములు [illegible] ఎకరములు [illegible] జనసంఖ్య [illegible] వ్యాపించుచున్నది [illegible] వృద్ధియగుచున్నది [illegible] రాష్ట్రము [illegible] ఇతర దేశములకు [illegible].

[illegible] రాష్ట్రము [illegible] ముఖ్యాధికారులు [illegible] భూమ్యాదాయము [illegible] ౩౦ సంవత్సరములకు [illegible] తెలంగాణము [illegible] ప్రజలకు [illegible] ప్రచారము చేయవలయును.

[illegible] కేశవరావుగారు [illegible] కృతజ్ఞతా వందనములతో సభ ముగిసెను.

ఎస్. ఎల్. ఎన్.

హైదరాబాదు చర్ఖాసంఘము

ఈసంఘమువారు "చర్ఖాపంచాయతు" (చర్ఖాజయంతి) [illegible] నిర్వహింపబడుచున్నది. ౮వ డిసెంబరు సోమవారం సాయంత్రము ౪ గంటలకు [illegible] ప్రారంభోత్సవము జరిగెను. సుమారు [illegible] మంది [illegible] సమావేశమైరి. జాతీయ గీతములతో కార్యక్రమము ప్రారంభింపబడెను [illegible] పండితు [illegible] రాఘవయ్యగారు [illegible] ప్రారంభోత్సవము [illegible] వీరరాఘవమ్మగారు [illegible] అరగంటకాలము [illegible] ఖాదీ సాహిత్యము [illegible].

నిన్న ఉదయము 7 30 గంటలకు [illegible] గీతములతో ప్రార్థన [illegible] సాయంత్రము ౬౼౩౦ గంటలకు [illegible] దారిద్ర్యమును గురించి [illegible] వివరింపబడెను.

చర్ఖాపంచాయతు 13—12—30 శనివారము [illegible] సాయంత్రము 5 గంటలనుండి 6౼30 వరకు ఖాదీ సాహిత్యము [illegible] 6 30 నుండి [illegible] ఉపన్యాసము [illegible].

[illegible] శ్రీయుత [illegible] "దేశముయొక్క దారిద్ర్యము" [illegible] గురించి ఉపన్యసింతురు. [illegible] సాయంత్రము 6 30 గంటలకు [illegible] గ్రామపునర్నిర్మాణమును గురించి ఉపన్యసింతురు.

విదేశీ వస్త్ర [illegible]

[illegible] విదేశీ వస్త్ర [illegible] చేయరాదని [illegible]

వల్లభభాయి కొమార్తె

[illegible]

[illegible] భువు

[illegible]

[illegible] గ్రెస్సు కమిటి

[illegible] గారికిన్ని [illegible] గోవింద [illegible] గారికిని [illegible] ఉల్లంఘించుటచే [illegible] శిక్ష [illegible]

కాంగ్రెసు కార్యనిర్వాహకులు

[illegible] పటేలుగారు [illegible] కాంగ్రెసు [illegible] తెలియుచున్నది.

సత్యాగ్రహము ముసల్మానులు

డిసెంబరు [illegible] వ తేదిని [illegible] ముసల్మానులు సత్యాగ్రహోద్యమమునకు [illegible] వీధులగుండ తిరిగిరి. ఈ ఉద్యమమును [illegible] ఉపన్యాసములు గావించిరి

౩౦ మంది విద్యార్థులు మరణించుట

[illegible] ౩౦ మంది విద్యార్థులు [illegible] దీనికి కారణము [illegible] ఏదేని విషపదార్థము ప్రమాదవశమున [illegible].

వంగరాష్ట్ర కారాగారాధ్యక్షులు

[illegible] డిసెంబరు ౮ వ తేదిన [illegible] వీరు [illegible] విచారింపబడిరి [illegible]

విదేశీ వస్త్ర బహిష్కార ఫలితము

విదేశీ వస్త్ర బహిష్కార ప్రచారమువలన [illegible] కోట్ల [illegible] దిగుమతియైనది.

మోతీలాలుగారి స్థితి

పండిత మోతీలాలుగారి శరీరస్థితి పూర్వమువలెనే యున్నది. ఇంకను [illegible] పండిట్జీ చాల బలహీనులై యున్నారు.

దేశాయిగారికి శిక్ష

మహాదేవ దేశాయిగారికి [illegible] ప్రకటించినందున ఆరునెలల [illegible] జుర్మానా [illegible] శిక్ష విధింపబడెను.

[illegible] పుస్తకమును [illegible] ఆరునెలల [illegible] జుర్మానా [illegible] శిక్షయు విధింపబడెను.

భారత రాజ్యాంగ విధానము

లండనులో [illegible] సంఘము సమావేశము జరుగుచున్నది. ఇందు బర్మాను [illegible] అంగీకరింపబడెను [illegible] ముఖ్య విషయములను గూర్చి [illegible] సంస్థానాధీశులు [illegible] సంబంధము [illegible] ముఖ్య సమస్యలను [illegible] ఇటలీ [illegible] ప్రవేశపెట్టగలరు.

[illegible]

[illegible] ఆరంభించినది. [illegible] చేయుచున్నారు

౭౦ మంది హఠాత్తుగ చనిపోవుట

[illegible] దేశమునందు [illegible] డిసెంబరు ౭ వ తేదివరకు సుమారు ౭౦ మంది చనిపోయిరి. దీనికి కారణము [illegible] ప్రయత్నింపబడుచున్నది

గోలకొండపత్రిక
ప్రమాదూతనామ సం॥ మార్గశిర బ॥ ౫
బుధవారము

విద్యాశాఖవారి విచిత్రాజ్ఞ

సు- రోజ మాసముక్రింద మన విద్యాశాఖ వారు విచిత్రమైన ప్రకటన గావించిరని తెలిపియుంటిమి దాని వరము లిపుడు బహిర్గతమైన. రాజకీయశాఖయే కాని రక్షక శాఖయే కాని ఇట్టి ప్రకటన చేసియుండిన అంతగా ఆశ్చర్యపడ నవసరము లేకుండెను ఏలయన లా అండ్ ఆర్డరు గూర్చి ఈ శాఖలు బాధ్యత వహించును వారు నూతన నిర్బంధములు కలిగించ వచ్చును ఉన్నవానిని తొలగించవచ్చును రాజకీయ సభలు చేయరాదని ప్రభుత్వమువారు ప్రకటించిన దేశ పరిస్థితు లనుసరించి కొంతవరకు సమంజసముగ గన్పట్ట వచ్చును. కోతాలు బహదూరు యొక్కయు, అవ్వలు తాలుక్దారుగారి యొక్కయు, అనుమతిలేనిది ఏవిధమైనను సంబంధించిన బహిరంగ సభయైనను జరుపరాదని ఆజ్ఞాపించిన "ఇది మా ప్రభుత్వమువారి రాజనీతి" యని జనసామాన్య మూహించవచ్చును దీని అవసరము కలదని కొందఱు ఆమోదించ వచ్చును. కాని విద్యాశాఖవారు ఉపాధ్యాయులను, విద్యార్థులను, విద్యావిషయములు తప్పవేరువిషయములపైవ్యాసములు వ్రాయకూడదని శాసించినప్పుడు విధముగ తలంచుట కారణమాత్రము వీలు లేదు కనుక ఇది విద్యాశాఖాధ్యక్షుల నిరంకుశత్వమునకు నిదర్శనమని చెప్పిన సందేహపడువారుండరు

మాకు తెలిసినంతవరకుపాధ్యాయులు ఈ రాష్ట్రములో ఏరాజకీయోద్యమములందు పాల్గొనలేదు. మన రాష్ట్రమున రాజకీయములగూర్చి మాటలాడుటకేకాని వ్రాయుటకేకాని అనుమతి లేనపుడు, రాజకీయోద్యమములకు తావేది? విద్యాశాఖాధ్యక్షులు తమ ప్రకటనలో సూచించిన 'విద్యేతర విషయము' లర్థమేమి? ఇంతవరకు ప్రభుత్వమువారు తమ గస్తీలలో 'రాజకీయ విషయములు' 'రాజకీయేతర విషయములు' అని సూచించిరి. రాజకీయేతర విషయములలో విద్య, వైద్య, సాంఘిక, ఆర్థిక, నైతికములను చేర్చిరి. అట్లగుచో 'విద్యేతర విషయము' లనిన వైద్య సాంఘిక, ఆర్థిక, నైతిక, రాజకీయములేనా? ఇంతవరకు ప్రభుత్వమువారు రాజకీయ పదమునకు సరియగు నిర్వచనము చేయనపుడు, విద్యేతర, అను పదమునకు యేమర్థము, దీనికొనవలయునో, ఈ విచిత్ర పదమును వాడుటకు కారణమేమియో, తెలియజాలకున్నాము విద్యాశాఖాధ్యక్షులీ పదమును 'రాజకీయ' మను శబ్దము తమ వ్రాతలలో రాకుండుటకై యుపయోగించిరా? విద్యాశాఖ ఆపదమును ఉచ్చరించ కూడదా? లేక కావలెననియే ఇట్టి గస్తీని జారీ చేయుటకు వీలు కలుగదని యూహించిరా?

విద్యాశాఖాధ్యక్షులీ ప్రకటనను గావించుటకు ఒక చిత్రమైన కారణముండుట తెలియుచున్నది విద్యేతర విషయముల గూర్చి ఉపాధ్యాయుల యొక్కయు విద్యార్థుల యొక్కయు వ్యాసములు పత్రికలలో వచ్చిన వ్రాసినవారు విషయము గ్రహించక పోవుటవలనను లేక బాధ్యత తెలియకుండుట చేతను దేశ శాంతికి భిన్నముగ నుండునట. సాంఘిక ఆర్థిక విషయముల గూర్చి పత్రికలలోనే కాని, ఉపన్యాస వేదికలపైననే గాని చర్చలు జరిగిన జనసామాన్యము నందు కలతలు కలుగునే కాని దేశమునందు అశాంతి ప్రబల జాలదు శాంతికి భంగకరమగునవియే తలంచిన విద్యా విషయముల వలన కూడ కలిగినను, కలుగ వచ్చును

ఇంతియుకాక ఈ ప్రకటన యందు ఉపాధ్యాయుల వ్యాసరచనాస్వాతంత్ర్యమునకెట్టి నిర్బంధము కలిగించ లేదని సూచించుటకు కాబోలు "అల్మొల్లిం, హైదరాబాదు టీచర్, వగైరా" పత్రికలకు వ్యాసములు వ్రాయగా వచ్చునని తెలుపబడినది ఏ రాష్ట్రము నందైనను, విద్యాశాఖాధ్యక్షులు సూచించిన పత్రికలకే ఉపాధ్యాయులు వ్యాసములు వ్రాయుటలేదు అందుచే ఇట్లు ప్రత్యేకముగ నీ పత్రికలకే వ్రాయవలయునని సూచించుటేమి? 'వగైరా' అనుటచే పైకొన్న పత్రికలుగాక ఇంకేవైన పత్రికలు కూడ అని అర్థము వచ్చుచున్నది వానిని కూడ పేర్కొని యుండిన విద్యాశాఖవారి భావములకే పత్రికలనగ్యముగ నున్నవో, ప్రజలకేకాని, ఉపాధ్యాయులకేకాని విద్యార్థులకేకాని విదిత మగుచుండెడిది వ్యాసరచన నిషేధించ లేదని తెలుపుటకు విద్యేతర విషయముల గూర్చి ఎవరేని వ్రాసినచో వానిని విద్యాశాఖాధ్యక్షులకు చూపించి వారు దీనిని ప్రకటించుటకై ఆజ్ఞ ప్రసాదించినచో ఏదేని పత్రికకు పంపుకొన వచ్చునట విద్యాశాఖాధ్యక్షులిట్లు నిర్బంధములు కలిగించిన పిమ్మట విద్యేతర విషయముల గూర్చి వ్యాసములను వ్రాయుటకే యుపాధ్యాయుడు పూనుకొనును? ఎవరేని ప్రయత్నించినను, ఆ వ్యాసములను చూచుటకు విద్యాశాఖాధ్యక్షుల కంత అవకాశము కలదా? అవకాశ మున్నదనుకొనినను గణితశాస్త్ర పారంగతులగు వీరు ఫిలాసఫీ వేదాంతము, తర్కము గూర్చి ఎవరేని వ్రాసిన వ్యాసములను సంపూర్ణముగ గ్రహించుకొన గలుగుదురా? ఇవియే సంశయాస్పదములగు విషయములు దీని వలనే ఈ ప్రకటన విపరీత మనుటకు కారణమగు చున్నది కనుక ఈ ప్రకటనను గూర్చి విద్యాశాఖాధ్యక్షులు పునరాలోచించి వెంటనే రద్దు చేయుదురని కోరుచున్నాము

హిందూ వితంతూద్వాహ శాసనము

పండిత కేశవరావుగారు శాసనసభయందు ప్రవేశపెట్టిన చిత్తుశాసనమును గురించి ప్రజాభిప్రాయమును తెలిసికొనుటకు ప్రభుత్వము వారుద్దేశించియున్నారు. హైదరాబాదులోను, జిల్లాలలోను నుండు పలువురు ప్రముఖులకును ఆహ్వానము లంపబడినవి. వీరిలో గొందరైనను నిర్ణీత దినము అనగా బహమన్ నెల ౧౦ వ తేదినాడు శాసనసభా కార్యాలయమునకు వచ్చెదరు, చిత్తు శాసనము లోని విషయములను సంపూర్ణముగా తెలిసికొని అభిప్రాయ మొసగుటవసరము చిత్తు శాసనమందు ౧౬ ఏండ్ల వయసునకు లోనుగా నుండిన వితంతువుల ఉద్వాహము జరుగకూడదని శాసనము నిషేధించుచున్నది దీనికి కారణములు ఇదివరకీ విషయమున జరిగిన సభలయందు చూపుచు నీ ప్రతిబంధక మవసరమని చర్చింపబడినట్లు లేదు కాని శాసనోపపాదకులు శారదాచట్టము (హ్యామిబిల్లు) ప్రవేశపెట్టబడుటకు వీలు గలుగనందున తదనుగుణ్యమైన నీయుద్దేశమును పై శాసనమునందు చేర్చినట్లు తోచుచున్నది ౧౬ సంవత్సరములవయసులోపలనే వితంతువులకు ద్వాహమును జరుపుట కుద్దేశించిన తల్లిదండ్రులకుగాని, సంరక్షకులకుగాని నిది ప్రతిబంధకముగా నుండగలదన్న విషయము విస్మరింపబడినది ఇంతయేగాక "ఏకవర్షాద్వేత్యా న్యాఅథపూర్వంరజస్వలా" అను స్మరణోదర్శనకాలముమండి పదునారు సంవత్సరములవరకు జరుగు కాలమే. వితంతువులకు విషమ సందర్భములను పురస్కరించుకొనునట్టివయసు అపకీర్తికిగాని అపకీర్తికిగాని పాలుచేయునట్టికాలమే ప్రతిసంగమము వినా తక్కిన ముద్దుముచ్చటలను తీర్చుకొనుట యందు తల్లిదండ్రులుగాని తక్కిన పెద్దలుగాని ఆక్షేపించక ఉపేక్షించి ఉండునట్టిదిసమయము. ఇట్టి సందర్భమున వివాహము మాటతలపెట్టుటకు శాసన మవకాశమీయనిచో నేకారణముననైన అపనిందకుగాని నీలాపనిందకుగాని బల్పవుట సంభవించునేని అట్టి వితంతువుకు వివాహము జరుగుటయే దుర్లభమగునన్న విషయమును గమనించవలసియున్నది శాసనము చాలినంతతక్కువ మిక్కిలి అవసరమైన ప్రతిబంధకములతోనేగూడి యుండవలెను సాధ్యమైనంత స్వాతంత్ర్యముగా నుండవలెను నిర్బంధములకు లోనైయుండరాదు బ్రిటిషుప్రాంతములోని నీ శాసనమునకిట్టి ప్రతిబంధకము నిర్మాణకాలము నుండియును లేదు

బాల్యవివాహములే బాలవితంతువులకు కారణభూతములనియు, తిరిగి బాలవితంతువుల వివాహములు జరిగినచో పునర్వితంతువుల జేయునని భయపడి శాసనోపపాదకులీ నిర్బంధమును చేర్చియుండవచ్చునేమో! వివాహములు వైధవ్యమునకెడ మీయవచ్చును. ఇయ్యక పోవచ్చును అతిబాల్య వివాహములవలన అతిబాల్య వితంతువులును, బాల్యవివాహములవలన బాలవితంతువులును, రజస్వలానంతర వివాహములవలన రజస్వలానంతర వితంతువులును, ప్రౌఢవివాహములవలన ప్రౌఢవితంతువులును వృద్ధవివాహములవలన వృద్ధవితంతువులును ఏర్పడుచుందురు వివాహము లేనిచో వితంతువులే యుండరు, వివాహములేని వేశ్యలలో వైధవ్యమే లేదు. గనుక వివాహమునకు వైధవ్యమునకు తప్పని సంబంధము గలదు ఇది శాసన ప్రతిబంధకముచే నిర్మూలింపబడజాలదు కనుక శాసనమే నిర్బంధప్రతిబంధకములు లేక జయప్రదముగ అంగీకరింపబడవలెనని న్యాయాశయము మార్గదర్శకులైనవారందరును మన సంఘములో నిప్పుడు జరుగుచున్న యనాచారములను, భ్రూణహత్యలను, శిశుహత్యలను, ముందు జరుగకుండ నియుపులకై పై శాసనమంగీకరింపబడుటకు సాయమొనర్చెదరు గాక!

(ఒక బ్రాహ్మణుడు)

వల్లభభాయిగారరెస్టు చేయబడిరి

భారతదేశ స్థితి

బ్రెయిల్స్‌ఫర్డుగారి అభిప్రాయము

భారతదేశమునకు నన్నెవరును పంపియుండలేదు. నేనిచట పరిచార మొనరించుటకు నాకెవరును ధనమిచ్చి యుండలేదు. నా స్వబుద్ధివలననే నిచటికి వచ్చితిని. నా ధనము నే వ్యయపరచుచు సంచారము సలుపుచున్నాను. నేనొక బ్రిటిషు వార్తా సంఘమునకు వ్యాసములను వ్రాయుచున్నాను. నేనిటుల వారికి వ్యాసములు వ్రాసి పంపుచున్నందులకు వారు నాకు కొంత ధనము నిచ్చుచున్నారు. బ్రిటిషు గవర్న్మెంటుతో నాకెట్టి సంబంధమునులేదు. అనేక విశాలమును అతి ప్రాచీనమునునగు భరత ఖండమును కొన్ని లక్షలమంది విదేశీయులు వశపరచుకొని తమ స్వాధీనమునందుంచుకొన గలుగుట ప్రపంచ చరిత్రలో మిక్కిలి యాశ్చర్యకరమగు విషయము. ఇప్పుడు జరుగుచున్న సత్యాగ్రహోద్యమమునకు లక్షలకొలది ప్రజలు పాల్గొనుచుండినను అహింసాదీక్షను కాపాడ గలుగుట గూడ చాల ప్రశంసనీయమే. ఒక్క మదరాసులో తప్ప తక్కిన అన్ని ప్రాంతములలోను గూడ యీ యుద్యమ మిప్పుడు మిక్కిలి తీవ్రముగా జరుగుచున్నదనియే నేను తలచుచున్నాను. భారతీయులు తప్పక విజయమును బడయ గలుగుదురు. కాని యీ ఉద్యమమునుగూర్చి యింగ్లాండు దేశీయులింకను సరిగా గ్రహింపగలిగి యుండలేదు. దీనినిగూర్చి వారికేమియును తెలియదు. నేనుగూడ దీనినింకను పూర్తిగా గ్రహింపగలిగి యుండలేదు. పోలీసు వారొనరించుచున్న అతిదారుణకృత్యములను నేనింకను స్వయముగా చూచియుండలేదు. బ్రిటిషు వారొనరించుచున్న ప్రజలను న్యాయమును గూడ నేను సరిగా గ్రహింపగలిగి యుండలేదు. నిరాయుధులును నిర్దోషులును నగు వందలకొలది ప్రజలకు తగిలిన దెబ్బలను గాయములను నేను స్వయముగానే చూచితిని. కాని అట్టి క్రూరకృత్యములు జరుగుచుండగా చూచుటకుమాత్రము నాకింకను అవకాశము లభింపలేదు. బొంబాయిలో పోలీసువారు లాఠీలతో క్రూరముగా దెబ్బలు కొట్టుచుండుటమాత్రము నేను చూచితిని. ఇట్టి క్రూరకృత్యములు జరుగుచున్నందులకు నేను చాల సిగ్గుపడుచున్నాను. సత్యాగ్రహ మొనరించుచున్న ప్రజలపేక్ష అత్యద్భుతముగా నున్నది

అహింసాధర్మము

గాంధిమహాత్ముని అహింసాధర్మమును సత్యాగ్రహతత్వమును బొంబాయివారు పూర్తిగా గ్రహించి మనఃపూర్వకముగ కొనసాగించుచున్నారు. వంగ రాష్ట్రమువారు ఇతర రాష్ట్రములవారును అహింసా తత్వమునే యిప్పుడు తాత్కాలికముగా ననుసరించుచుండినను దీనియందు బొంబాయి రాష్ట్రమువారి కున్నంత నమ్మకము తక్కిన రాష్ట్రములవారి కున్నటుల కనబడదు. వంగరాష్ట్రమునందు గూడ జాతీయతత్వము మిక్కిలి హెచ్చుగానే యున్నది. గాని ఈ యుద్యమమునకు అహింసా విధానమే మూలాధారమై యున్నది. దౌర్జన్య పద్ధతి అతిసులభముగాను అతి శీఘ్రముగాను గూడ అణచివేయబడును.

విద్యార్థులు

బొంబాయి రాష్ట్రమునందు మాత్రమే విద్యార్థులు గూడ నీ యుద్యమమునందు పాల్గొనుచున్నారు. కాని తక్కిన రాష్ట్రములలో విద్యార్థులింకను దూరముగానే యున్నారు. వారికి అహింసావిధానమునందు లేనందున నీ యుద్యమము తప్పక కొనసాగగలదను నమ్మకము వారికి కలుగకుండ నున్నది.

రౌండు టేబిల్ సభా వార్తలు

సాంకేప్రభువుగారి యధ్యక్షతక్రింద సమావేశమయిన మొదటి ఉపసంఘమువారు 4 వ తేదీ యుదయము మరికొంత చర్చించిరి. అంతకు పూర్వము తయారుచేసిన ఫెడరలు విషయముల పట్టికలో రైల్వేలనుగూడ చేర్చవలయునని యీ యుపసంఘమువారు నిశ్చయించిరి.

సంస్థానాధీశుల ప్రతికూల్యము

ఈ ఉపసంఘ చర్చయందు సంస్థానాధీశులు రైల్వేలు తమ సంస్థానములకు చాల యుపయోగకరములగు విషయములనియు నాకారణమున నింక మరికొంత యాలోచించిన మీదగాని యీ విషయము నంగీకరింప సాహసింపజాలరనియు నెరుగజేసిరి. రైల్వేలను గురించిన శాసనములు సభ్యులలోనగువానికి సమాఖ్య విషయములుగ నెంచుటకు వారికభ్యంతరము లేదుగాని రైల్వే పరిపాలన మాత్రము వారి స్వహస్తగతముగ నుండవలసినదే యని సంస్థానాధీశులు కోరిరి.

సుంకముల విషయ చర్చ

4 వ తేదీ మధ్యాహ్నము మొదటి ఉపసంఘమువారు సుంకముల విషయమును చర్చించిరి. ఆ దినమున నిశ్చితాభిప్రాయమునకు రాలేదు.

రెండవ ఉపసంఘము

రెండవ ఉపసంఘము వారు ప్రత్యేకముగ నెట్టి చర్చలను చేయకున్నను చర్చపడగిన శీర్షికలను మాత్రము నిశ్చయించుకొనిరని తెలియుచున్నది. ఆ శీర్షికలను గూర్చి ఇంక ముందు వాదోపవాదములు జరుగగలవు.

ద్వంద్వ విధానము పోవలయును

ఆ చర్చ శీర్షికలలో ద్వంద విధానము మొదటిదాయెను. ద్వంద్వ విధానము పోవలయునా? పోయిన యెడల కార్యనిర్వాహక వర్గ నిర్మాణమెట్లు జరుగవలయును దానికిని గవర్నరులకును శాసన సభలకును గల యధికారమెట్టిదియను ఏ విషయములు గూడ దానితో జేరెను.

లా అర్డర్లు

దేశమునందలి శాంతి ప్రతిష్ఠాపనమునకు కావలసిన లాకును ఆర్డరును ఎట్టి కట్టుబాటు లుండవలయుననియు నల్ప సంఖ్యాకుల హక్కులను కాపాడు మార్గములేవి యనియు గూడ చర్చింపవలయునని యొక శీర్షికను చేసికొనిరి. ఈ విషయములు నిజముగ మూడవ ఉపసంఘము వారాలోచింప దగినదే యగును కాని వానిని గూర్చి చర్చింపకుండ రెండవ ఉపసంఘమువారు తమ తక్కిన పని సాగింపలేరు. కావుననే రెండవ ఉపసంఘమువారు సంక్షేపముగ దీనిని చర్చించి విస్తార చర్చ మూడవ ఉపసంఘమువారికే వదిలి పెట్టుదురు.

గ్రామములలోని దుస్థితి

భారతదేశమునందు గ్రామములలో నివసించుచున్న వారి దుస్థితి మిక్కిలి దారుణముగా నున్నది. వ్యవసాయదారులు మిక్కిలి దీనస్థితిలోనుండి దుర్భర దారిద్ర్యము ననుభవించుచున్నారు. వారిస్థితి చూడగా నాకు అత్యధికముగు సంతాపము కలిగినది. ఇంగ్లాండు దేశమునందలి గ్రామములలో నివసించుచుండు ప్రజలలో మిక్కిలి బీదవాడనబడువాడుగూడ భారత దేశమునందలి గ్రామములలో నివసించువారిలో మిక్కిలి ధనవంతుడనబడువాని కంటెను గూడ ధనవంతుడుగానే యుండును!

గవర్నరు అధికారము

గవర్నరులకు గల ప్రత్యేకాధికారమంతయు గవర్నరులే నుపయోగింపవలయునా లేక కొంత యధికారము కార్యనిర్వాహక వర్గమునకీయవలయునా యనిగూడ నీ రెండవ సంఘమువారు చర్చింతురని తెలియుచున్నది. ఈ ప్రశ్న చర్చకు వచ్చినప్పుడు అసాధారణ పరిస్థితులలో ప్రభుత్వము స్తంభించి పోవలసినప్పుడు గవర్నరులకును కార్యనిర్వాహక వర్గములకు నెట్టి యధికారముల నొసగ వలసియుండునను దానినిగూడ విమర్శింతురు. ఈ రెండవ ఉపసంఘము ఆర్థర్ హెండర్సను గారి యధ్యక్షతక్రింద సమావేశమయి యీ రీతి ప్రణాళికలను సిద్ధముచేసుకొనుచున్నది.

రానున్న వారమున రెండుపూటలు ఉపసంఘ సమావేశము జరుగవలయును

పని అనుకొనినంత త్వరితముగ జరుగకుండుటచేత రానున్న వారమున నీ రెండు ఉపసంఘములును రెండుపూటలును సమావేశమగుటకు నిశ్చయించుకొనిరి. ఈ సభలు రెండు పూటలును జరుగుట వలన కొందరు సభ్యులు రెండవ సభయందు నుండవలెనని వచ్చును. అట్టి యవసరము లున్నప్పుడు ఆ యా యుపసంఘ సభ్యులు తమకు బదులుగ నొక ప్రతినిధిని పంపవచ్చునని నిశ్చయించిరి. ఆ ప్రతినిధి యొక సభయందును తాను వేరొక సభయందు నుండి రెండు సభల కార్యక్రమమునందు పాల్గొనవచ్చును.

బర్మా ఉపసంఘము

బర్మా ఉపసంఘమువారు శుక్రవారము రస్సెల్ ప్రభువుగారి యధ్యక్షత క్రింద సమావేశమగుదురు.

బర్మా విజభనము వలదని కోరుట

బర్మా యందలి అఖిల బర్మా సమాజముల జెనరల్ కౌన్సిలు వారు బర్మాను తక్షణము భారత సామ్రాజ్యము నుండి విడదీయుట మంచిపని కాదని యొక విజ్ఞాపనను వ్రాసి బర్మా ఉపసంఘమునందున్న రౌండుటేబిల్ సభ్యులకందరకును పంచిపెట్టిరి.

అపూర్వ తరుణము

ఓటో సుగంధరాజ్

ఇది మేలైన అత్తరు. ఓని సువాసన ఒక వారము వరకుండును ఒక సారి వెల గరచ అణా లు, ప్యాకింగ్ పోస్టేజి కర్చులు ప్రత్యేకము. దీని మూడు సీసాలొక్క సారి కొనువారికి దిగువ బహుమానము లొసగబడును.

౧ సుందరమైన చేతిగడియారము ౧ సుందరమైన జేబు గడియారము ౧ జర్మన్ టైంపీసు [౫ సంవత్సరముల గ్యారంటీ] ౧ ఫౌంటెన్ పెన్.

Indian National Co
Depot "G,,Hatkhola
Calcutta

ఇది మీకు ఆశ్చర్యముకలిగించును

శ్రీకృష్ణ మురళి రు ౧-౮-౦
నల్ల కర్ర మురళి రు ౧-౮-౦
నల్లని మురళి రు ౧ ౦ ౦

అన్ని సైజుల సారంగీలు దొరుకును. ప్రాథమికులకు రు 4. స్టుడెంటుకు రు 8. జెంట్లమన్‌కు రు. 12. స్పెషల్ రు. 10. మేలైన జర్మని, ఫ్రెంచి సారంగీలు సందుకతో రు 8, రు 22 ధరలపట్టికకై వ్రాయుడు.

B.Mustaphi
No 14 G Dover lane
Calcutta

స్నేహావర్గము: భారతదేశము

స్వరాజ్యమున కనుకూలముగ ఇంగ్లండులో ప్రచారము

ఇంగ్లండు సెందలి మిత్రమండలివారు స్నేహావర్గమను నొక సంస్థ స్థాపించి భారతదేశమునకు స్వరాజ్య మొసగుటకై ప్రచారము చేయుచున్నారు.

ఆర్డ్లే (Ardley) యందు జరిగిన మహాసభలో లివర్పూల్ సభ్యుడు చేసిన ప్రశ్నలకు ఏ డబ్ల్యు ఫ్రాంక్లిన్ గారు దిగువ సమాధాన మొసగిరి

బ్రిటిషు పరిపాలనము యొక్క లాభనష్టములు

గాంధీ గారు కోరుచున్న దేమి?

ప్రశ్న బ్రిటిషు ప్రభుత్వము భారతదేశమున కేమి మేలు చేయుచున్నది?

[illegible] శాంతి నెలకొల్పినది [illegible] రైళ్ల నిర్మించినది [illegible] ఏకరీతి పన్నులు కల్పించినది. చలామణి (Currency) ని స్థిరపరచినది. [illegible] నిర్ణయించినది. కోర్టులు నిర్మించినది స్వల్ప తపాలాచార్జీ నిర్ణయించి ఉత్తరములను బట్వాడా చేయుట కేర్పాటు చేసినది. యూరోపియను సభ్యత వలన భారతీయులలో స్వాతంత్ర్యేచ్ఛ భాతృత్వము లేని [illegible] విదిత మయినది, భారతీయులకు తమ సంఘమునందున్న దురాచారములగూర్చి తెలిసికొనుటకు వీలు కలిగినది భారత జాతీయత గూర్చి ప్రయత్నించుటకు అవకాశము కలిగినది.

ప్ర భారతదేశమునకు బ్రిటిషు ప్రభుత్వ మేహాని కలిగించుచున్నది?

ఉ భారతదేశము పారతంత్ర్యమున నుంచబడినది మొత్తమాదాయములో ప్రతిశత [illegible] సైన్యముపై వెచ్చింపబడుచున్నది ప్రపంచములో నేదేశమయినను ప్రత్యేకికి [illegible] (దాదాపు [illegible]) ఆదాయము గలది లేదు విద్యపై ప్రతిశత [illegible], ప్రజారోగ్యమునకై ప్రతిశతి [illegible] యు ఖర్చు చేయబడును ప్రజాహిత కార్యములపై శ్రద్ధ వహింపబడుట లేదు ఇచ్చటి పరిపాలనావ్యయము చాల హెచ్చుగ నున్నది బ్రిటిషు వస్తువుల కెల్లప్పుడు [illegible] మార్కెటుగ నుండునట్లు పరిపాలింపబడుచున్నది అందుచే స్వదేశ పరిశ్రమలు అభివృద్ధి నొందుట లేదు విద, పాశ్చాత్య పద్ధతిపై గఱపబడుచున్నది. దీనిచే దేశమునకు హాని కలుగుచున్నది.

ప్ర గాంధీ తత్త్వప్రచారము జరిగినచో దేశమున కేమి మేలు కలుగును?

ఉ బ్రిటిషు ప్రభుత్వము వలన కలిగిన నష్టములు తొలగి పోవును స్వదేశ పరిశ్రమ లభివృద్ధి జెందును. మత్తుపదార్థములవాడుక నిషేధింపబడును [illegible] అస్పృశ్యత తొలగింపబడును అహింస [illegible] రాజకీయముయొక్క అంత [illegible] ప్రజలు తెలిసికొన గలరు ఇట్టియన్నియు గాంధిగారు చెప్పునట్టుల ప్రజలు ఆత్మపారిశుద్ధ్యమును స్వీకరించి నేర్చుకొనినచో గాంధిగారి తత్త్వమువలన [illegible] కలుగును

ప్ర గాంధి తత్త్వము ప్రబలిన నష్టమేమి కలుగును?

ఉ భారతదేశమునకే కాని బ్రిటిష్ప్రకేకాని [illegible] కలుగదు గాంధీజీ భారతదేశమునకు స్వాతంత్ర్యము కోరినను బ్రిటిషువారికి తేను బలముగూర్చి [illegible] [illegible] బలహీనమయిన జాతుల దోపిడి [illegible] చేయుటకు వీలుండదు.

ప్ర, గాంధీజీ కోరుచున్న దేమి?

ఉ వారు వెంటనే అధినివేశప్రతిపత్తి నొసగుటకు కోరుచున్నారు వారు బ్రిటిషు కామన్ వెల్తులో సమానహక్కు కోరుచు నాతిపించెదరు.

ప్ర గాంధితత్త్వము వలన బ్రిటనకేమి నష్టము కలుగును?

ఉ లాంకైరు మార్కెటు పడిపోవును భారతదేశ పరిశ్రమలు అభివృద్ధి చెందిన బ్రిటను వ్యాపారమునకు నష్టము కలుగవచ్చును. అయినను ఆధ్యాత్మికరీత్యా బ్రిటనుకును భారతదేశమునకును లాభము కలుగును.

వి. జె. పటేలు గారిని దక్షిణ దేశమునకు మార్చిరి

బెజవాడ పురవాసులు సన్మాని చుట

పూర్వపు అస్వస్థులయిన వి జె పటేలుగారిని మదరాసు నగరమునకు దీసికొనివచ్చుచున్న సంగతి పోలీసువారెందదాచిపెట్టదలచినను అది దాగినదికాదు డిసెంబరు ౩వ తేదిని బెజవాడకు తీసికొనివచ్చి స్టేషను యొక్క విశ్రాంతిగదిలో నుంచిరి, వీరు స్టేషనులో యున్న సంగతి మెయిపుతీగవలె ప్రాకను కాంగ్రెసు పురప్రముఖులు స్త్రీజనంబు వారువీరవనేమి వాస్తవ్యులందఱు స్టేషను చుట్టును మూగి, ఆసేతుహిమాచల పర్యంతము స్తుతింపబడుచున్న యీ దేశభక్తుని జూడగలందులకయి కడుంయాతురత వహించియుండిరి ఈ దేశభక్తులు దేహస్వస్థతచే నిగులపిప్పి [illegible] యున్న కారణమున వీరు పుగ నిలువబడి ప్రేక్షకుల జూచునంతటి శక్తి గూడ లేకపోయెను రాత్రి ౧౧ గంటలకు మెయిలువచ్చునిక [illegible] స్త్రోత్రములతో [illegible] బండి దిగలేక యున్న ప్రజలకు ఒక్కసారి మొగము జూపించి సెలవుపుచ్చుకొని మరల విశ్రమించిరి బండిబయలుదేరగనే వందేమాతరం పటేలుకు జేయి [illegible] జయజయధ్వనులు గావించిరి పటేలుగారు తృప్తినొంది ఒంగిపోయియున్నారు

మదరాసునకు వచ్చుట

బేసిన్ బ్రిడ్జివద్ద పోలీసువారి బందోబస్తు

డిసెంబరు 4 వ తేదిని బొంబాయి యెక్సుప్రెస్ వచ్చు సిగ్నల్ యిచ్చుటకుపూర్వమే పోలీసుగారు ప్లాటుఫారముమీద బందోబస్తుతో యిన్ స్పెక్టరుగారి యుత్తరువు ప్రకారము నిలువబడిరి. రైలుయొక్క పెట్టెలలో వారులోనుండు [illegible] యోగాభంగము కలిగిన అధికార సందేశము పలువాటిర [illegible] కాలము [illegible] పటేలుగారు బేసిన్ బ్రిడ్జి ద్దదిగిన [illegible] విషయము తెలియక వచ్చినవారందరు వేచియుండిరి

[illegible] వెంటవచ్చు చున్న పంజాబీ [illegible] చేతి బ్రిడిగ [illegible] తెలియు [illegible] డాక్టరుగారి [illegible] [illegible] యినకనర్ జనరలుగారితో [illegible] బ్రిడ్జి [illegible] ఎక్కువ [illegible] బ్రిడిగా పోలీసువారు [illegible]

మహమ్మదు జాఫరుల జిందాబాదు

మాణిక్యలాలు [illegible] అను నొక ౧౭ సంవత్సరముల సత్యాగ్రహి ముర్షిదాబాదు కేంద్రజైలులో రాజకీయ ఖైదీకిమంచి ఆహారము నివ్వనందుకుచే నిరశనవ్రతముబూని ౬ రోజులు నిరాహారుడైయుండెను ఇతని అంత్యక్రియలు జైల్లో జరుపబడినవి.

[illegible] [illegible] పటేలుగారు [illegible] డాక్టరు [illegible] దాదాపు 11 గంటలకు [illegible] [illegible] రాయపురం స్టేషనులో [illegible] ప్రభుత్వము [illegible] పటేలుగారు ప్రత్యుత్తరము [illegible] తెలియుచున్న

రైలుబండ్ల రాకపోకలు

	రాకడ	పోకడ
హైదరాబాదు బి జి (నాంపల్లి)		
బెజవాడ మేలు	[illegible] రాత్రి	[illegible] రాత్రి
పాసెంజరు	[illegible]	[illegible]
ఖాజీపేటకుపోవు పాసెంజరు	[illegible]	[illegible] సా
బీదరునుండివచ్చు పాసెంజరు	[illegible] రాత్రి	[illegible] రాత్రి
వాడీ మేలు	[illegible]	[illegible]
ఖాజీపేట నుండి పాసెంజరు	[illegible]	
బీదరుకు పోవు పాసెంజరు	[illegible]	[illegible]
వాడీ పాసెంజరు	[illegible] సా	[illegible] సా
బొంబాయి పాసెంజరు	[illegible] సా	[illegible] సా
హైదరాబాదు ఎం జి (కాచీగూడెము)		
మన్మాడు పాసెంజరు		[illegible]
ద్రోణాచలం నుండి వచ్చు పాసెంజరు	[illegible] రాత్రి	[illegible]
మన్మాడునుండి వచ్చు పాసెంజరు	[illegible] సా	
ద్రోణాచలం పోవు పాసెంజరు	[illegible]	[illegible]
బెంగుళూరు ఎక్సుప్రెస్	[illegible]	[illegible] రాత్రి
సికింద్రాబాదు		
బెజవాడ మేలు	[illegible] రాత్రి	[illegible] రాత్రి
పాసెంజరు	[illegible]	[illegible]
ఖాజీపేటకుపోవు పాసెంజరు	[illegible] సా	[illegible] సా
బీదరునుండివచ్చు పాసెంజరు	[illegible] రాత్రి	
వాడీమేలు	[illegible]	[illegible]
ఖాజీపేటనుండివచ్చుపాసెంజరు	[illegible]	[illegible]
బీదరుకుపోవు పాసెంజరు		[illegible]
వాడీ పాసెంజరు	[illegible] సా	[illegible]
బొంబాయికిపోవు పాసెంజరు		[illegible] సా
మన్మాడుకుపోవు పాసెంజరు	[illegible]	[illegible]
ద్రోణాచలం నుండివచ్చు పాసెంజరు	[illegible] రాత్రి	[illegible]
మన్మాడునుండివచ్చుపాసెంజరు	[illegible] సా	[illegible]
ద్రోణాచలంపోవు పాసెంజరు	[illegible]	[illegible]
బెంగుళూరు ఎక్సుప్రెస్	[illegible]	[illegible] సా

వయోనిర్ణయ మెట్లు చేయవలయును

(అవసరాల అనంతకామేశ్వరరావుగారు)

ఒక వ్యక్తి మయినరా లేక మేజరాయని వయస్సు నిర్ణయింపవలసి వచ్చినప్పుడు అట్టి వ్యక్తియొక్క జన్మదినము ననుసరించి సరిగా చెప్పగలము. అట్టి యాధారము దొరకనప్పుడు అవలంబించవలసిన పద్ధతులేవి.

వైద్యపరీక్ష యావశ్యకమా? దానివలన వయస్సు సరిగ నిర్ణయింప వీలు గలుగునా? దానికొరకై వైద్యులేమి పరీక్షలొనర్చెదరు, వ్యక్తియొక్క అవయవపుష్టయునుబట్టి కాని ముఖలక్షణములనుబట్టి కాని సరిగ చెప్పుట కష్టతరము. రోజు యున కొందరు చిన్నవారుగా కన్పించియు వయస్సునందు చాల పెద్దగా గలవారిని మనము చాలమంది చూచుచున్నాము. కొందరు కండపుష్టి కలిగి అవయవసులము కలిగి పొడవుగా నున్నను వయస్సునందుమాత్రము చిన్నవారుగా నున్నారు. ముఖలక్షణములనుబట్టి వయస్సు నిర్ణయించుటకూడ ముఖ్యముగా గలదు గాని యిది కూడ పైరీతిగనే సాధ్యముగానిపని చిన్నతనమునుండియు శరీరమారోగ్యమునుండి మంచి సంరక్షణ కలిగి యుండువారిలోను గాడ్పులలోను విశేషముగా తిరుగుచుండువారిని ముప్పది సంవత్సరముల వయస్సుగలవారిని చూచినను చిన్నవయస్సుగలుగనే కాన్పింతురు అనగా యిరువది సంవత్సరములు గలవారివలె కాన్పింతురు, యిక వయస్సు నెట్లు నిర్ణయించుట శరీరమునందలి యెముకలు పెరుగుట కీళ్లు గ్రంథులు వీనివలన వయస్సును నిర్ణయింపవచ్చునని మరియొక సిద్ధాంతము మొదట వీనిని గుర్తించుటకు సాధనమెట్టి వీనిని గుర్తించుటకు ఛాయాగ్రహణ యంత్రమెంతవరకు యుపయోగించును; [X Ray] ఛాయాచిత్రములు యెముకల యొక్క నిజపరిస్థితులను సరిగ తెల్పునా సాధారణము మనము తీయించుకొనుచున్న ఛాయాచిత్రములు [Photos] తీయునప్పుడు కాంతియెక్కువ యగుటచేతనో తక్కువ యగుటచేతనో జాగ్రత్త లోపమగుటచేతనో లేక కాంతియెక్కువ తక్కువలగుటచేతనో లేక Negitive యొక్క ఆకర్షణశక్తి దోషముచేతనో లేక కాలహరణజాలముల చేతనో నూటికి యేబది వంతులు చెడిపోవుచున్నవి. X Ray ఫోటోలు తీయుటవలనకూడ యిట్టి ప్రమాదములు సాధారణముగా కలుగుట కలదు. డాక్టరులెంత జాగ్రత కలవారైనను తీసిన చిత్రములలో కొన్ని చెడిపోవుట చాలవరకు తటస్థించుచున్నవి. శరీరములోనికి దూసికొనిపోయిన గుండ్లు రాళ్లు మొదలయిన పదార్థములను X Ray పండితులు గుర్తించిన ప్రదేశమందుగాక మరియొక ప్రదేశమందుంచుట చాలవరకు జరుగవచ్చును. వీనివలన X Ray పండితులు తీయు చిత్రముల వలన శరీరమందలి యెముకల నిజపరిస్థితులను సరిగ గుర్తించుట కష్టమని కొందరు గలరు అట్లనే X Ray పండితులందరును వయస్సును యెముకల యభివృద్ధి ననుసరించి నిర్ణయింపలేకపోవుట ప్రమాదకరమయినపని మయినరా మేజరాయను సందేహము కలిగినప్పుడు దినములుకూడ లెక్కింపవలసి వచ్చును. ప్రామిసరీపత్రములకు జీవితపరిమితి 3 సంవత్సరములు ఉ॥ ఒకడు దీ॥ 31—1—1928 పత్రమును వ్రాసిన యెడల అట్టి పత్రము పూర్తిమూడు సంవత్సరములు అనగా దీ॥ 31—1—31 వరకు జీవించియె యున్నది కాని 1—2—1931న దాని విలువ పోయినది అట్లనే 18 సంవత్సరములు పూర్తిగ నిండిన వ్యక్తి మేజరుగ లెక్కింపబడును కాని వ్యక్తి 17 సంవత్సరములు 11 మాసములు 29 దినములు వయస్సు కలిగినప్పటికి మయినరుగా లెక్కింపబడుచున్నాడు యిట్టి పరిస్థితులలో X Ray పండితులు వయోనిర్ణయము ప్రమాదించక మానరు X Ray పండితులెవ్వరును దినములతో సరిగ చిత్రముల ననుసరించి జోస్యము చెప్పజాలరు తేలుచున్నది X Ray పండితులకు యింకొకరు తీసిన ప్రత్యేక వయస్సుగల చిత్రములు కొన్నింటిని యిచ్చినయెడల వయస్సును సరిగ ఆయాచిత్రముల ననుసరించి చెప్పజాలరు కేవలము వ్యక్తిని చూచిన పిమ్మట అదే పండితులు చిత్రమును తీసినయెడల కొంచెమించుమించుగా చెప్పగల్గుదురు ఒకవ్యక్తి మయినరా మేజరాయను సమస్యను విడదీయుటకు X Ray పండితులయొక్క పరీక్షయొక్కటే మాత్రమే సిద్ధాంతము కానేరదు అనగా X Ray పండితులు సఫలు కానేరరని గాని యెల్లప్పుడును విఫలులగుదురని కాని నాయభిప్రాయము కాదు. అనగా రేడియోగ్రాఫిపరీక్ష యొక్కటే వయస్సు నిర్ణయించుటకు సహాయము కానేరదు పాఠశాలలో పంతులుగారు 3+4=5 యెంతయంటె 12 అని సరిగా చెప్పజాలినట్లు X Ray పండితులు యిన్ని సంవత్సరముల యిన్ని మాసముల యిన్ని దినములని చెప్పలేరు 3 — 4 = 12 అనికూడ చెప్పలేరనిన్నా

రౌండుటేబిలుసభ నిజాంరాష్ట్ర ప్రతినిధి

నవాబు సర్ హైదర్ నవాజుజంగు బహదూరు ఆర్థిక శాఖామంత్రిలు

విశేషములు

రష్యాదేశములో నాటకశాలలందు కరతాళధ్వను లొనర్చినవారు శిక్షింపబడుదురట.

* * * * *

అరబ్బీభాష మాట్లాడువారిసంఖ్య యేడు కోట్లు కలదట.

* * * * *

చంద్రుడు ప్రతి సెకండుకు 3350 అడుగులు తిరుగుచుండునట.

* * * * *

ప్రపంచములో అన్నిటికంటె పెద్ద దూరదర్శక యంత్రము కాలిఫోర్నియా పరిశోధన శాలయందు గలదు. అది నక్షత్రములను 250 వేల రెట్లు పెద్దది చేసి చూపించగలదట.

* * * * *

ఈగకు ఏడువేల కన్నులుండునట.

* * * * *

ప్రపంచములో అందరికంటె అధికముగా హాలెండు దేశీయులు పొగచుట్టలను కాల్చెదరట.

* * * * *

న్యూయార్కు పట్టణమందలి వీధులపొడవు 4700 మైళ్లుండునట.

* * * * *

బ్రిస్టల్ నివాసియగు అల్బర్టు హాప్కిన్సన జీవితకాలములో ఇంతవరకెన్నడును నిదురించలేదట. ఇతనికిపుడు 23 సంవత్సరములు.

* * * *

నవంబరు ౧ తేది అంతమగు వారమున భారతదేశమునందలి రైల్వేలకు ౨౧ లక్షల నష్టము వచ్చెనట.

* * * *

ప్రపంచములో ఇపుడు 3 కోట్ల ౫౦ లక్షల మోటారు బండ్లు గలవు. వీనిలో ప్రతి శతి ౮౦ అమెరికాసంయుక్త రాష్ట్రములలో చేయబడినవి.

* * * *

రాక్షసి బొగ్గునుండి పెట్రోలు చేయవచ్చునని శాస్త్రజ్ఞులు కనుగొనిరి అపుడు పెట్రోలు వెల ౨ అణాలే నుండు నట

ప్రభుత్వము వారికి ప్రత్యుత్తరము

దేశ భాషలకు ప్రాముఖ్యతో నొసగబడుటలేదు.
ఉస్మానియా విశ్వవిద్యాలయము ఉర్దూ
మాతృభాషగా గలవారియవసరములను మాత్రమే
పూర్తి చేయుచున్నది.

(గతసంచిక తరువాయి)

౯. ఇంగ్లీషు భాష

ఉస్మానియా విశ్వ విద్యాలయము నందు ఇంగ్లీషుభాష బలముగా లేదనిమహాసభవారన్నట్లు ప్రభుత్వము వారాక్షేపించిరి. ఈ విధమైన తీర్మానము చేయబడలేదు. ఏ వక్తయైనను ఇట్టి మాట యున్నచో, ఇతర విశ్వ విద్యాలయముల విద్యార్థుల ఇంగ్లీషు మనవారికంటె బాగుగా నున్నదని అని యుండవచ్చును. ఈ విషయమున నిజా నిజములు అందరికి తెలిసియే యున్నది.

౧౦. నూటికి తొంబది మంది అసంతుష్టి

రాష్ట్ర ప్రజలలో నూటికి తొంబదిమంది అసంతుష్టిగానున్నారనుమాట దేశభాషలవిషయములో నిర్లక్ష్యము చూపబడుచున్నదను మాటకు సంబంధించియే యున్నది ప్రభుత్వ ప్రకటనలో ఈ ఆక్షేపణమును గూర్చి వివరములు తెలుపక దేశములో చదువుకొనిన వారి సంఖ్య యేనూటికి 3. 3 చొప్పున నున్నదని మహా సభవారు చెప్పిరి కనుక నూటికి తొంబది మంది అసంతుష్టి గానుండుటస్వవచన వ్యాఘాతములను భావమును ప్రకటించి యున్నారు. ఇది విచిత్రమును ఆత్మ ప్రశంసా రూపకమును నగు తర్కము. రాజ్యములో వేరు వేరు భాషల మాట్లాడువారి సంఖ్య ఈ ప్రకారముగా నున్నది.

తెలుగు	౬౦, ౧౯, ౧౭౪
మహా రాష్ట్రము	౩౭, ౮౬, ౭౩౪
కన్నడము	౧౯, ౩౬, ౯౧౫
ఉర్దూ	౧౩, ౯౦, ౭౬౬

ఉస్మానియా విశ్వవిద్యాలయము ఉర్దూ మాతృభాషగాకలవారి యవసరములను పూర్తి చేయుచున్నది కనుకనే ఆభాషలో వివిధ విషయము లభ్యసించు ఏర్పాటు చేయ బడినది. ఉర్దూ మాతృభాష గలవారు దేశములో నూటికి ౧౦ మంది మాత్రముకలరు అట్టిచో మిగిలిన నూటికి తొంబయి మందియొక్క భాషకు తగిన ఏర్పాటులు లేవనియే కదా అర్థము. ఇక స్వవచన వ్యాఘాత మెచ్చటిది? నూటికి ౯౭ వరకు గల నిరక్షరులు అసంతుష్టి యెట్లు కలిగియుందురు అని ప్రశ్నించుటవిచిత్రము చదువురాని వారికి భావము లుండవనని తలంచుట ఆశ్చర్య జనకము. వారికిని భావము లుండును. వారి భావములు చదువు వచ్చిన నూటికి ముగ్గురగు సాక్షుల ద్వారమున వెలువడును. ఎట్లయినను నూటికి తొంబది మందిలో అసంతుష్టి కలదనుమాట యదార్థము ఇప్పుడు వీరు నివురు గప్పిన నిప్పువలె పైకి కనుపడక యున్నారు. కనుక అసంతుష్టి లేనేలేదని తలంచుట మంచిదికాదు. ప్రస్తుతము పొడచూపిన సమస్యలను పరిష్కరించుట ఉత్తమము గాని ప్రభుత్వ ప్రకటనములో ప్రయత్నింపబడినట్టి తర్కము వలన లాభముండదు. ఈ ప్రత్యుత్తరము మూలమున మహా సభవారి దృక్పథము స్పష్టముగా వెల్లడి యైనదని స్థాయి సంఘము వారు నమ్ముచున్నారు.

పోలీసు లాఠీ ప్రయోగము

బొంబాయిలో సమర సమితివారు పోలీసు
నిషేధాజ్ఞ నతిక్రమించుట

౨౨౯ మందికి గాయములు తగిలెను

బొంబాయిలో ౯ వ తేది నాయంకాలము శ్రీమతి గంగాబెన్ పటేలు [అధ్యక్షు] గారిని మరి యిద్దరు సమరసమితి సభ్యులను అరెస్టు చేసి గుంపులుగ గూడి యుండిన ప్రజలను చెదరగొట్టుటకు లాఠీ ప్రయోగములు కొన్ని సారులు చేసిరి, పోలీసువారు బహిరంగసభ జరుపరాదని నిషేధించి యుత్తరువు నొసంగియుండినను ఎస్ప్లనేడు మయిదానము మీద నొక బహిరంగ సభ జరుపుటకు సమరసమితి వారు ప్రయత్నించిరి అగుంపులలో దాదాపు 50 మందికి దెబ్బలు తగిలి యుండవచ్చును పోలీసువారిలో 6 గురు రాళ్లు రువ్వుట వలన గాయములు తగిలెను.

మార్మాడ్యూక్ పిక్తాల్ గారు
నిజాంరాష్ట్ర రాండుటేబిల్ సభా ప్రతినిధుల
(కార్యదర్శి.)

సభా కాలమునకు ముందుగానే కమిషనరు గారు గట్టి పోలీసు బలముతో పోయి మయిదానము చుట్టు నిలచియుండిరి. కాని జనులు పెద్ద గుంపులుగ చేరి స్థలములయందు గూడిరి.

సమర సమితి సభ్యుల అరెస్టు

ఇట్లుండగా ౨౦ మంది స్త్రీలు చొరవ చేసికొని మయిదానమున ప్రవేశించి పోలీసు వారికి దూరముగ సభచేయుటకు ప్రయత్నించిరి ఇంతలో సమరసమితి సభా కాలమునకు అధ్యక్షులును ఉపాధ్యక్షులును కాంగ్రెసు పతాకో పరిపాదకులును 20 మంది వాలంటీరులతో ఉత్సవము చేసుకొనుచు వచ్చి మయిదానము మీదికి పోయిరి పోలీసువారు వారిని ఆపలేదు. కాని సభాస్థలమునకు వారు చేరగానే పోలీసు వారు సమర సమితి సభ్యుల అరెస్టు చేసి ప్రజలపై లాఠీ ప్రయోగించి చెదర గొట్టిరి.

ప్రజలు రాళ్లు రువ్వుట

ఒక అరగంట యయిన తర్వాత పోలీసు వారు వెడలి పోయిరి. అయినను కొందరు జనులు వారి వెంటనుబడి అరచుచుండుట చేత పోలీసువారు కొన్నిసారులు లాఠీలను ప్రయోగించి వారిని చెదరగొట్టవలసి వచ్చెను. ఆ సమయములయందు ప్రజలు కొందరు వారిమీద రాళ్లను రువ్వి ఇంతలో దాదాపు 2000 ప్రజలు మయిదానముమీద సమావేశమయి సభ జరపిరి.

229 మందికి గాయములు

ఈ లాఠీ ప్రయోగము వలన 229 మందిని కాంగ్రెసు ఆసుపత్రిలో ప్రవేశ పెట్టిరి. వారిలో 138 మందిని ఇక్కాసే సేవకులుగా నుంచి తక్కినవారికి మందులిచ్చి పంపించిరి. వారిలో 15 గురికి చాల బలమయిన గాయములని తెలియు చున్నది.

ఆంధ్రభీమా కంపెనీ బాండు

ఏ పాలసీ హోల్డరైనను, ప్రస్తుత సత్యాగ్రహోద్యమమునందు పాల్గొనుటచే శిక్షపొందిన అతడు ప్రీమియములు చెల్లించకున్నను, పాలసీగడువుదీరిన నాటినుండి ఒకసంవత్సరము వరకును, పాలసీహోల్డరు ఖైదునుండి వెలువడిన నాటినుండి ఒక నెలవరకును, అతని పాలసీఅనులులో నుండును. ఇంతకుపూర్వము ఆరు నెలల గడవు యొసంగబడి యుండెను. ఇప్పుడు సంవత్సరము వర్తింపబడుచున్నది. కనుక శిక్షపొందిన పాలసీహోల్డరుల బంధువులును, మిత్రులును, ఈ భీమాకంపెనీయొక్క ఇట్టిపాలసీ హోల్డరులగూర్చిన వివరములు రికార్డుకొరకు తెలుపుటకై కార్యదర్శిగారు కోరుచున్నారు.

ఏరుగన్ అను గాలి తుపాకి
ఇనాము 200 గనకుండ్లతో

చిన్నది రు 5 0–0 తపాలాఖర్చు ప్రత్యేకము తుపాకి పొడవు 2½ అడుగులపొడవు ప్రత్యేకము రవగుండ్లు 200 గల ప్యాకెట్లు క్రయము రు 0—8—0

ఎస్. భాగ్యలక్ష్మి అండుకంపెని,
పార్కుటౌను మదరాసు

ట్రావలింగ్ ఫోనగ్రాఫ్ పెట్టె

బీదవారలు, ధనవంతులు సహితము కొనదగిన స్వల్ప ధర. మీకు సంగీతమునందు కుతూహలము కలుగును. రెండువైపులను పాడగలిగిన ప్లేటు ఒకటి, ఒకనూరుల ప్యాకెటు పోరణ్ మొదలగు యావత్తు సామానులతో గ్రామఫోను పెట్టెయొకటికిధర 6–0–0 ప్రత్యేక ఖర్చు 1 కి 1–0–0

ఇనాము! ఇనాము! ఇనాము!
కొద్దిరోజులు మాత్రమే.

కొంపులు చెక్కిన "లీవరు" రిస్టుగడియారము పట్టితోను 14 క్యారెట్టు రోల్డు గోల్డుప్లేటెడువిర్బు పౌంటెన్ పెన్నూ, చలువ కళ్లద్దము —ఇనాములతో ధర రు 6—8—0 తపాలాఖర్చు ప్రత్యేకము. 5 సం॥ గ్యారంటీ. స్త్రీపురుషులు మాటపరిబంధను వరకు ధరించదగినది.

రెడ్ లాక్ అండుకంపెని, పార్కుటౌను, మదరాసు

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా (లిమిటెడు)

హెడ్ ఆఫీసు:—బొంబాయి ఇండియా యందలి ప్రతి ముఖ్యపట్టణములలో శాఖలుగలవు.

స్థానిక శాఖలు.—హైద్రాబాద, సికింద్రాబాద

కర్రెంటు డిపాజిట్సు:—లెక్కలు కల్దారు, రూపాయలలోను హాలీరొక్కముల యందును వ్రాయబడి యున్నవి. చెల్లుబడి మరియు మిత్తి ఇవ్వబడును. ఎవరైనను రెండు నాణెములయందును లెక్కలుంచుకొనవచ్చును. సేవింగు బ్యాంకు డిపాజిట్సు:—

లెక్కలు కల్దారు, రూపాయలయందును హాలిరొక్కముల యందునుఉండును. వడ్డీ నూటికి సంవత్సరమునకు 3 రూప్యములివ్వబడును. చెల్లుబడి మొత్తమునకు సం॥నకు నూటికి 4 రూ॥ వడ్డీ ఎవరైనా రెండు నాణెముల యందును లెక్కలుంచుకొనవచ్చును.

ఫిక్సుడ్ పాటు డిపాజిట్సు:—

నిలువ పెట్టబోవు మొత్తములు ఎల్లప్పటికైనను లేక కొంతకాలమునకైనను నుంచునట్టివైనను ఉంచుకొనబడును. ఇవి రెండు విధముల నాణెముల యందుండవచ్చును. వీని వడ్డి బాబతులు కంపెనీకి వ్రాసి తెలుసుకొనవచ్చును

లోన్సు, ఓవర్ డ్రాఫ్ట్సు, క్యాష్ క్రెడిట్లు:

తగిన జమానతు మీద అందరికి తగిన వడ్డీ ప్రకారమివ్వబడును

స్టర్లింగ్ డ్రాఫ్ట్సు టెలిగ్రాఫిక్ ట్రాన్స్ఫర్సు. సెరుగా హైద్రాబాద నుండి యిప్పుడు చేయబడును.

బంగారుకడ్డీలు: 10 తులములు లేక 5 తులముల బరువు కలవియు ప్రకటిత్తగా రకములు నూర్పబడినవి అమ్మబడును.

సేఫ్ డిపాజిటు: ముద్రవేసిన పంపిన పైకమును జవహిరాతులును జాగ్రత్తగానుంచుట కొరకు ఒప్పుకొనబడును. వాని మీద వడ్డీ రాబట్టబడును. ప్రతి విధమైన బ్యాంకు కార్యము జరుప బడును.

ఆయుర్వేద ఔషధములు　　ఖద్దరు వస్త్రములు

మావద్ద హిందూ దేశమునందును, విదేశములందును ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద ఫార్మసీల శాస్త్రీయ ఔషధములు, శుద్ధ ఖద్దరును సరసమైన ధరలకు విక్రయింపబడును

రోగ వివరములు వ్రాసిపంపినచో అనుభవజ్ఞులగు ఆయుర్వేదరత్న డాక్టరు అర్జునరావు ఎం. డి. ఎం. గారి సలహా ప్రకారము మందులు పంపుదురు.

వివరములకై జవాబు కార్డు వ్రాయవలయును, ఔషధములకై ఆర్డరిచ్చువారు కొంత సొమ్ము అడ్వాన్సుగా పంపవలయును.

బి. ఎస్. శెట్టి అండుకో

౧౦౨ మార్కెటు రోడు హైద్రాబాదు (దక్కన్.)

దక్కన్ హెయిర్ ఆయిల్ (రిజిష్టరు)

ఇది దేశీయపత్రికలలో ప్రథమ పేరెన్నికగన్న తైలము. దీని లాభములను గమనించి విశ్వాసపాత్రులగు డాక్టరులు, వైద్యులును, ఉన్నతాధికారులును, దేశ విదేశ ప్రముఖులును, సర్టిఫికేట్లు నొసంగియున్నారు. బెంగుళూరు ప్రదర్శనమున స్వర్ణపతకము బహుమానముగ నొసగబడినది. ఈ నూనెయొక్క దినదినాభివృద్ధిగాంచి ఎందరో దీనిని చేయుటకు ప్రయత్నించిరి. ఇంకను చేయుచున్నారు కనుక మా నూనె కొనునప్పుడు నకిలీ నూనెలకండి జాగ్రత్త పడుడు. "దక్కన్ హెయిర్ ఆయిల్" పేరును, ఇరువురు స్త్రీల చిత్రముల [illegible] లతో కూర్చుండియున్న పటముగల ట్రేడ్ మార్కును, పరిశీలించవలయును. నాలుగు ఔన్సుల సీసా ప్రకటన ఖర్చులుగాక ౧౪ అణాలకు లభించును

మేనేజరు దక్కన్ హెయిర్ ఆయిల్ కంపెనీ

పురానాహవేలీ వెనుక హైదరాబాదు.

మా వద్ద హార్మోనియములు క్యామరాలు గడియారములు, గ్రామఫోనులు, రికార్డులు, తదితర వస్తువులు, ఫొటోగ్రాఫ్ సామానులు మొదలగునవి చౌక ధరలకే లభించును.

బి. జి. చిమల్‌గికర్ గౌలిగూడెం పుత్లిబావి హైద్రాబాదు

దాసబోధ

చిత్రపటాలంకృతము　　　83౦ పుటలు

శ్రీ శివాజి చక్రవర్తిగారికి ప్రత్యేకించి మహర్షి శ్రీసమర్థ రామదాసస్వామి రచించిన మహారాష్ట్ర గ్రంథమునకిది తెలుగు వచనము శ్రీ శివాజి నిత్యము పఠించిన పవిత్రగ్రంథము. ఇందు రాజనీతి, వేదాంతము, లోకజ్ఞానము, పరమాత్మని దర్శించు రీతి, మోక్షము, మున్నగు నపూర్వాంశములు గలవు. రానడే, గాంధి, తిలకు మున్నగు మహాత్ములు ప్రశంసించిన గ్రంథరాజము. మానవ జీవితమునకీ గ్రంథరాజము సర్వవిధముల మార్గదర్శకము కాగలదు. ఇందులేని అంశములేదు. కాకతీయ గ్రంథమాలలోనిది నాలుగవ కుసుమము. వెల పోస్టేజికాకలు రు 4—8—0 లు మాత్రమే. కొలది ప్రతులే కలవు. [illegible] వలయువారు. కాకతీయ గ్రంథమాల, వరంగల్లు. అని వ్రాయవలెను.

ఈ ప్రాచీనగ్రంథ మింతవరకెన్నడును.

నెవ్వరును ప్రకటించలేదు.

వెలువడినది　　కొలదిప్రతులే.

కృష్ణార్జున సంవాదము

లేక

గయోపాఖ్యానము

ప్రాచీనకవియు　　తిమ్మరుసులల్లుడును

౪ వందల సంవత్సరముల క్రిందటి కవియు

నగు

నాదెండ్ల గోపప్రధానిచే ప్రణీతము.

ద్విపద కావ్యము

పుటలు— (౮౦)　　వెల. (౦-౯-౦)

శ్రీశేషాద్రి రమణ కవులచే పీఠికవ్రాయబడినది

దొరకుస్థలము—గోలకొండబుక్ డిపో

తూప్రుబజారు దక్షిణహైద్రాబాదు

వ్యాపార మభివృద్ధిజెందుటకు

ప్రకటనయే ముఖ్యము

నేడే

గోలకొండ పత్రికలో

ప్రకటనలు వేయించి

లాభము పొందుడు.

మీకు సౌఖ్యము కావలెనా

ఈ ప్రపంచములో ప్రతి మానవుడును సంతోషముగ నుండవలెనని కోరు కొనుచుండును నిజముగా సౌఖ్యమును పొందవలెనంటె మనము ఆరోగ్యముగా నుండవలెను. అట్టి ఆరోగ్యమునకై

ఆతంక నిగ్రహ మాత్రలు

వాడుడు వేనవేలు ప్రజలుకూడ సౌఖ్యము ననుభవించుచున్నారు. ఒక సారి వాడిచూచినగాని మీకు బోధపడదు. 3౦ మాత్రలుగల డబ్బి ౧ కి ౧—౦—౦ వివరములకుఉచితముగా పంపబడు మా పుస్తకమును చూడుడు

వలయువారు:—

ఆతంక నిగ్రహ ఫార్మసి

౨౬ బ్రాడ్వే మద్రాసు,

ఏజంటు:—N. పద్మరాజు.

[illegible]

ఆంధ్ర బుక్కు డిపో

ఆంధ్రదినపత్రిక సంవత్సరము చందా	రూ ౨౨—౦—౦
,, అర్థ సం॥ చందా ౧౨ ౪ ౦ నెలచందా	రూ ౨ ౯ ౦
ఆంధ్రవారపత్రిక సంవత్సరము చందా	రూ ౪ ౧౨ ౦
భారతి సచిత్రమాస పత్రిక సం॥ చందా	౬ ౨ ౦
హిందూలా (ధర్మశాస్త్రము)	రూ ౭ ౦ ౦
తెనుగుదుప్పెండ్లి నవల	రూ ౧ ౦ ౦
ఆత్మకథ మహాత్మాగాంధిగారి జీవితము	౧ ౦ ౦
ఆంధ్ర భగవద్గీత ఆ సోమనాథరావుగారి కృతము	౧ ౩ ౦

మావద్ద సమస్త గ్రంథములు దొరుకును పుస్తకములను వి. పి. గా తెప్పించుకొనువారు సగము పైకము ముందుగ మనియార్డరుద్వార పంపించవలయును పుస్తకముల కొరకు వ్రాయువారు జవాబు కార్డు వ్రాయనిచో జవాబు వ్రాయబడదు,

నా. కొరికొండ రవర్మ అండుకో

౬౮౬ శేషికొన్న, పెద్దగడియారము చౌరస్త దగ్గర

హైదరాబాదు (దక్కన్)

తీసిపారవేయుట
అనుచితము, కాని
త్రాగుట అవసరము, అదే
ఉత్తమం
ధరకు సరసమైనవి.

హనీడ్యూ సిగరెట్లు

BEERS'
HONEYDEW
TRADE MARK
CIGARETTES
NONE GENUINE UNLESS SIGNED
Thomas Bear & Sons Ltd.

మూండు
అణాలు

గోలకొండ బుక్ డిపో

౧ వెడ్డికుల నిర్ణయచంద్రిక	౧-౮-౦
౨ సంఘోద్ధరణము	౦-౫-౦
౩ పంచముల చరిత్ర	౦-౮-౦
౪ భారతీయ స్త్రీ ధర్మములు	౧-౮-౦

ఈ నాలుగు గ్రంథములు ఒకేసారి తెప్పించుకొనువారికి ౧ తిప్పన్న చరిత్రము ౨ జడికంటి రామశతకము ౩ బమ్మెర పోతనామాత్య విజయము ౪ ఉదయవ్యాకి ౫ కృష్ణాలహరి మొత్తము ఒక రూపాయి పుస్తకములుచితముగ నివ్వబడును. తపాల ఖర్చులు వేరు.

కావలసినవారు ...వ్రాయవలయును.

గోలకొండ బుక్ డిపో

౧౫౦౫, త్రూపుబజారు హైద్రాబాదు దక్కన్

శ్రీకృష్ణా సుదర్శన హోటలు

(Sudershan Hotel)

అఫ్జల్ గంజు హైద్రాబాదు

విశాలమైనగదులు, పరిశుభ్రమైన రుచికరమగు భోజనము నగరమునకు మధ్యన అసనులు. కార్యాలయములు, పాఠశాలలు, మార్కెట్టులు బజారు మొదలగునవి అందుబాటులో గలవు. ఒకసారి దర్శించిన అన్నియు విశదము కాగలదు. ధరలు అతిచౌక. వెంటనే వివరములు కనుగొనుడు.

మేనేజరు

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్. మూర్తి రబ్బర్‌స్టాంపు మేకరు

గౌలిగూడ

2 నా. గౌరీశంకరవర్మ — కొత్తపేట్ బజారు

శ్రీధర్మాచార్యులుగారు భువనగిరి ...పల్లిగొండ

డోంగ్రేగారి బాలామృతము

ఉపయోగించుట వలన

బలహీనులను పోగొట్టును

బిడ్డలకు బలమునిచ్చి

సౌఖ్యము కలిగించును

ఒక బుడ్డి వెల ౧ రూపాయి

పోష్టు ఖర్చులు ౫ అణాలు

ఎల్ల చోటులందును దొరకును

K. T. DONGRE & Co.
GIRIGAUM, BOMBAY



అమృతాంజనము

తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు, పక్షవాతము, బెణుకులు, తీపులు, వాపులును గోలకొండకు వజ్రాయుధము

అమృతాంజనము డిపో

మద్రాసు బొంబాయి

గోలకొండపత్రిక

త్రూపు బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

రు. ౭-౦-౦

అర్ధ " ౩-౮-౦

విడి పత్రిక ౦-౧-౪

Printed Published by G. Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy.